


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :48 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 22 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :48 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 22 OCTOBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## రుషికొండ భవనాలను ఆకస్మికంగా పరిశీలించిన పవన్ కల్యాణ్



- విజయనగరం జిల్లాలో డయేరియాపై సమీక్ష
- తిరుగు ప్రయాణంలో విశాఖ వచ్చిన పవన్ కల్యాణ్
- స్థానిక నేతలతో కలిసి రుషికొండ భవనాల పరిశీలన

పెన్ పవర్ డెస్క్:విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా పరిస్థితులను సమీక్షించిన అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విశాఖ చేరుకున్నారు. అక్కడి రుషికొండ భవనాలను ఆకస్మికంగా పరిశీలించారు. రుషికొండపై ఉన్న టూరిజం విభాగం భవనాలన్నీ కలియదిరిగారు. అధికారులను అడిగి ఆ భవనాలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

ఈ పర్యటనలో పవన్ వెంట జనసేన నేతలతో పాటు విశాఖ ఎంపీ భరత్, ఎమ్మెల్యే విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు. అనంతరం, పవన్ కల్యాణ్ విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు.



## ఏపీ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తికి కేంద్రం సానుకూల స్పందన

- ఏపీలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు
- ఆ దిశగా కీలక అడుగులు
- ప్రత్యేక చొరవ చూపిస్తున్న మంత్రి నారా లోకేశ్
- ఢిల్లీలో కేంద్రమంత్రులతో భేటీ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రణాళికలు, దేశంలోనే మొదటిసారిగా జరుగుతున్న స్కిల్ సెన్సస్‌కి సహకారం అందించాలని ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కేంద్ర మంత్రి జయంత్ చౌధురిని కోరారు. ఢిల్లీలోని కౌశల్ భవన్‌లో స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ శాఖ కేంద్రమంత్రి జయంత్ చౌధురి, సెక్రటరీ అతుల్ కుమార్ తివారీ, నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఈవో వేద్ మణి తివారీలతో ఏపీ మంత్రి నారా లోకేశ్, ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో చేపట్టనున్న స్కిల్ సెన్సస్‌పై మంత్రి లోకేశ్ స్పెషల్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. స్కిల్ సెన్సస్ లక్ష్యం ఏమిటి? ఎలా చేపడుతున్నారని కేంద్రమంత్రి

వివరాలు 2లో..

## అసెంబ్లీ సమావేశాలకు జగన్ ను ఆహ్వానిస్తున్నా

- అనకాపల్లి జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం
- హాజరైన ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- నర్సీపట్నంకు 100 రోజుల్లో రూ.40 కోట్లు తీసుకువచ్చానని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేడు అనకాపల్లి జిల్లాలో 'పల్లె పండుగ' పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్నారు. నాతవరం మండలం పెద్దగొలుగుండపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యన్న పాత్రుడు రూ.1.4 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలకు రావాలని జగన్ ను ఆహ్వానిస్తున్నానని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇద్దరం ముచ్చటించుకుందాం అని పేర్కొన్నారు. ఇక నియోజకవర్గం గురించి మాట్లాడుతూ, నర్సీపట్నంకు 100 రోజుల్లో రూ.40 కోట్లు తీసుకువచ్చానని వెల్లడించారు.

వివరాలు 2లో..

## సీఎంగా ఉన్న ప్రతిసారీ పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచే అనేక చర్యలు

- పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
- ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- అన్ని శాఖల కంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని వ్యాఖ్య
- దేశంలోనే ఏపీ పోలీస్‌కు ప్రత్యేక బ్రాండ్ ఉందన్న చంద్రబాబు
- ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడేందుకు పోలీసులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని ప్రశంస



పెన్ పవర్ డెస్క్:పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... అన్ని శాఖల కంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని అన్నారు. దేశంలోనే ఏపీ పోలీస్‌కు ప్రత్యేక బ్రాండ్ ఉందన్న చంద్రబాబు.. తాను సీఎంగా ఉన్న ప్రతిసారీ పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచే అనేక చర్యలు చేపట్టానని తెలిపారు. ఏ ప్రగతికైనా పోలీసులే కీలకమని చెప్పారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఇలా ప్రజాసేవ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. పోలీసుల సంక్షేమం కూటమి ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించామన్నారు. 2014-2019లో పోలీసు శాఖకు రూ.600 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60 కోట్లు, కొత్తగా వాహనాల కోసం రూ.150 కోట్లు, ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలుకు రూ.27 కోట్లు, పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించామన్నారు. కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20 కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించామన్న సీఎం... దిశ పేరుతో వాహనాలకు రూ.16 కోట్లు పెండింగ్ పెడితే వాటిని కూడా చెల్లించినట్టు వివరించారు.

## వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు చెందిన స్థలాల్లో సోదాలపై ఈడీ ప్రకటన

- ఇటీవల విశాఖలో మాజీ ఎంపీ ఎంవీవీకి చెందిన స్థలాల్లో ఈడీ సోదాలు
- ఐదు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించామన్న ఈడీ
- రూ.200 కోట్ల విలువైన 12.51 ఎకరాలు అన్యాక్రాంతం కావడంపై వివరణ



వివరాలు 2లో..

## మహిళలకు సీఎం చంద్రబాబు దీపావళి కానుక

- ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ
- దీపావళి నుంచి అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటన
- సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి కానుక ప్రకటించారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకాన్ని దీపావళి నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 5 సంతకాలతో మేనిఫెస్టో హామీలను, అన్న క్యాంటీన్ ల వంటి కార్యక్రమాలను అమల్లోకి తెచ్చిన కూటమి ప్రభుత్వం... ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాల అమలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 31వ తేదీ నుంచి దీపావళి సందర్భంగా దీపం పథకాన్ని మహిళలకు అందించనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తామని నాడు ప్రతిపక్ష నేతగా

వివరాలు 2లో..

## సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారు

- వైఎస్సార్ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం తెచ్చారన్న షర్మిల
- జగన్ రూ.3,500 కోట్లు పెండింగ్ లో పెట్టాడని ఆరోపణ
- ఆ నిధులను చంద్రబాబు విడుదల చేయాలంటూ షర్మిల డిమాండ్



పెన్ పవర్ డెస్క్:ఫీజు రీయింబర్స్ మెంట్ అంశంలో మాజీ సీఎం జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మానస

వివరాలు 2లో..

## గడ్చిరౌలిలో భారీ ఎన్ కౌంటర్.. నలుగురు మావోయిస్టులు హతం



పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్రలోని గడ్చిరౌలి జిల్లాలో సోమవారం (అక్టోబర్ 21) భారీ ఎన్ కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు నక్సలైట్లు హతమయ్యారు. కాల్పుల్లో కొందరు జవాన్లు గాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా భామ్రాగడ్ తహసీల్ కోప్రి అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఘటన స్థలంలో ఆపరేషన్ కొనసాగుతోందని

వివరాలు 2లో..

## కశ్మీర్ ఎప్పటికీ పాకిస్థాన్ గా మారబోదు



- జమ్మూకశ్మీర్ లో ఉగ్రదాడిని ఖండించిన ఫరూక్ అబ్దుల్లా
- పాకిస్థాన్ నేతలకు తీవ్ర హెచ్చరిక జారీ చేసిన ఎన్సీ అధినేత
- ఉగ్రవాదానికి ముగింపు పలకాలని హితవు

పెన్ పవర్ డెస్క్:జమ్మూకశ్మీర్ లో జరిగిన టెర్రరిస్టుల దాడిలో ఒక డాక్టర్ తో పాటు ఆరుగురు నిర్మాణ రంగ కార్మికులు చనిపోయారు. ఈ ఉగ్రదాడిని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్ నేతలను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తో సత్సంబంధాలు కావాలనుకుంటే ఉగ్రవాదానికి ముగింపు పలకాలనే విషయాన్ని పాక్ నేతలకు తాను చెప్పదలుచుకున్నానని అన్నారు. జమ్మూకశ్మీర్ ప్రజలను గౌరవంగా బతకనివ్వాలని చెప్పారు.

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నోటీసులు

- తిరుమల లడ్డూ వ్యవహారంలో పవన్ వ్యాఖ్యలపై పిటిషన్
- హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని పిటిషన్ వేసిన న్యాయవాది రామారావు
- నవంబర్ 22న కోర్టుకు హాజరు కావాలంటూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సమన్లు

పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు హైదరాబాద్ లోని సిటీ సివిల్ కోర్టు సమన్లు జారీ చేసింది. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో ఈ సమన్లు జారీ చేసింది. లడ్డూ నాణ్యతపై పవన్

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# పంట వ్యర్థాలే కాలుష్య కారకాలు

శీతాకాలం సమీపిస్తుండటంతో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మళ్లీ వాయు కాలుష్యానికి స్వాగతం ఇస్తున్నాయి. గత నెల ప్రధాని కార్యాలయం ఈ రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించింది. వాహనాల కాలుష్యంతోపాటు, రోడ్లు, నిర్మాణాల దుమ్ముధూళి, ఘనవ్యర్థాల నిర్వహణ ఇవన్నీ గత కొన్నేళ్లుగా వాయు కాలుష్యానికి దారి తీస్తున్నాయని చర్చించారు. పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను మండించడం పెద్ద సమస్యగా తయారైంది. అక్టోబర్, నవంబర్ నెలలో కాలుష్యంలో 40% ఈ పంట వ్యర్థాలే కారణమవుతున్నాయి. ఈ ఏడాది పంజాబ్‌లో 19.52 మిలియన్ టన్నులు, హర్యానాలో 8 మిలియన్ టన్నుల వరి వ్యర్థాలను దగ్ధం చేస్తారని అంచనా. ఈ రెండు రాష్ట్రాలూ ఈ ఏడాది పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా నివారిస్తామని హామీ ఇచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో సుప్రీం కోర్టు ఈ పంట వ్యర్థాల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా పూర్తిగా నిలువరించాలని ఆదేశించింది. ఈ ఏడాది రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా కేంద్రం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వస్తోంది. 2023 పంటకోతల సీజన్‌లో పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధం సంఘటనలు 2022 తో పోలిస్తే 59% తగ్గాయి. అలాగే హర్యానాలో 2023లో 40% తగ్గాయి. కానీ ఉత్తరప్రదేశ్‌లో మాత్రం పంటవ్యర్థాల దగ్ధం సంఘటనలు 30% పెరగడం గమనార్హం. ఈ సమస్య నివారణకు ఆర్థిక రాయితీలు కల్పించడం, ఇతర చర్యలు తీసుకోవడం తప్పనిసరి. పంట వ్యర్థాలను 11.5 మిలియన్ టన్నుల వరకు దగ్ధం చేయకుండా పొలాల్లోనే వాటిని వినియోగించడం, మిగతా వ్యర్థాలను బయటకు తరలించడం చేస్తామని పంజాబ్ పేర్కొంది. దీంతో పాటు 2 మిలియన్ టన్నుల వరిగడ్డి వ్యర్థాలను ఎన్‌సిఆర్ రీజియన్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్లలో మండించడానికి వినియోగిస్తున్నారు. అంటే వరిగడ్డి వ్యర్థాలను గుళికలుగా తయారు చేసి కార్బన్ వనరుగా వినియోగిస్తుంటారు. అయితే దీనికి కావలసిన యంత్రాలు రైతులకు అందుబాటులో లేవు. విద్యుత్ ప్లాంట్లలో పంట వ్యర్థాలను వినియోగించడం ఒక పరిష్కార మార్గమే అయినప్పటికీ, పొలం నుంచి పవర్‌ప్లాంట్‌కు ఈ వరిగడ్డి గుళికలను రవాణా చేసే వ్యవస్థ లేదు. పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన విధానాలు పాటించకపోవడం రైతులకు నష్టాలకు దారితీస్తోంది. సీజన్‌లో రెండు పంటలు వేస్తేనే కానీ తమకు నష్టాలు తీరవన్న ఉద్దేశంతో రైతులు వరిగడ్డిని దగ్ధం చేసి గోధుమ పంట సాగుకు సమాయత్తం అవుతుంటారు. అదే పంట వ్యర్థాల దగ్ధానికి దోహదమవుతోంది. వరికి బదులుగా పెసర వంటి పప్పు ధాన్యాల సాగును చేపట్టినా గిట్టుబాటు ధర లభించడం లేదు. అందువల్ల చేసేది లేక వరిని సాగు చేయవలసి వస్తోందని రైతులు చెబుతున్నారు. వరిగడ్డి దగ్ధం వల్ల ఉత్పన్నమయ్యే కాలుష్యాల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయాలను పక్కనపెట్టి సమష్టిగా కృషి చేస్తేనే కానీ సత్ఫలితాలు రావు. ఢిల్లీలో గత ఏడాది రికార్డు స్థాయిలో వాయు నాణ్యతా ప్రమాణాలు పడిపోయాయి. మళ్లీ గత కొన్ని రోజులుగా వాయు నాణ్యత క్షీణిస్తోంది. గత మూడు నెలల్లో మొదటిసారి ఎక్యూఐ (వాయు నాణ్యత ప్రమాణాలు) 200 నుంచి 300 మధ్యకు చేరుకుంది. ఐక్యుఎయిర్ 2023 నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కాలుష్య దేశాల్లో మన దేశం మూడో స్థానంలో ఉంది. దేశంలో సగటున క్యూబిక్ సెంటీమీటర్‌కు ఎయిర్‌బోర్న్ పర్టిక్యులర్ మేటర్ (ఎం.పి) 2.5 మైక్రోగ్రామ్స్ గాను, గాఢత 54.4 మైక్రోగ్రామ్స్ గాను కొనసాగుతోంది. గాలిలో కాలుష్యానికి కారణమయ్యే వివిధ రకాల వాయువులు, రసాయనాల మిశ్రమాన్ని ఎంపిగా పేర్కొంటారు. వాయు కాలుష్యం కారణంగానే మన దేశంలో సగటున సంవత్సరానికి రూ. 2.7 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని నివేదికలు చెబుతున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో ఇది 1.36 శాతం. వాహనాల నుంచి పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, రసాయన వాయువులు, పరిశ్రమల నుంచి వెలువడే సల్ఫర్‌డైయాక్సైడ్, కార్బన్ డైయాక్సైడ్ కాలుష్యాలతో వాతావరణం పూర్తిగా కలుషితమవుతోంది. పంట వ్యర్థాలను దగ్ధం చేయడంతో శీతాకాలంలో ప్రజలకు శ్వాసకోశ సమస్యలు, గుండెజబ్బులు, అకాల మరణాలు సంభవిస్తున్నాయి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) ప్రస్తుతం వాయు నాణ్యత పిఎంను 2.5 కంటే తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యంలో కనీసం 20నుంచి 40 శాతం వరకైనా 2026 నాటికి సాధించవలసి ఉంది. ఈ మేరకు లక్ష్యాలను సాధించకపోతే ఢిల్లీలో ఎవరూ నివసించలేని దుర్భర పరిస్థితి దాపురిస్తుంది.

# సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారు

- మొదటి పేజి తరువాయి

పుత్రిక అని, మహానేత హయాంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక పథకం అని వెల్లడించారు. పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మంది ఇంజినీర్లను, డాక్టర్లను తయారుచేసిన గొప్ప పథకం అని షర్మిల అభివర్ణించారు.
అయితే, నాడు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని వైఎస్సార్ అద్భుతంగా అమలు చేస్తే... ఆయన సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారని విమర్శించారు. జగన్ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3,500 కోట్లు పెండింగ్ లో పెట్టడం నిజంగా సిగ్గుచేటు అని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని, తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారని మండిపడ్డారు. దోచుకుని దాచుకోవడం మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై చూపలేదని ధ్వజమెత్తారు. వైఎస్సార్ తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీని వ్యతిరేకించారని, కానీ అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యారని షర్మిల విమర్శించారు. బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన మోదీ వారసుడు జగన్ అని అభివర్ణించారు. అలాంటి వ్యక్తులకు వైఎస్సార్ ఆశయాలు గుర్తుంటాయని అనుకోవడం, వారు వైఎస్సార్ ఆశయాలకు వారసులు అవుతారని అనుకోవడం పొరపాటు అని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే, నేడు కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ చేసింది మహాపాపమైతే, కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపమని విమర్శించారు.
"ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం... బకాయిలు ఎవరు పెట్టినా, వాటిని విడుదల చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. వెంటనే నిధులు విడుదల చేయండి... ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ తరఫున స్పష్టం చేస్తున్నాం" అని షర్మిల సోషల్ మీడియాలో స్పందించారు.

## వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు చెందిన స్థలాల్లో సోదాలపై ఈడీ ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:** ఇటీవల విశాఖలో వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు చెందిన స్థలాల్లో ఈడీ దాడులు చేపట్టడం తెలిసిందే. ఈ సోదాలపై ఈడీ నేడు ప్రకటన చేసింది. అక్టోబరు 19వ తేదీన విశాఖలోని ఐదు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించామని వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం ఉల్లంఘనలపై ఈ సోదాలు చేపట్టినట్టు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ వివరించింది. రూ.200 కోట్ల విలువైన 12.51 ఎకరాలు అన్యాక్రాంతం కావడంపై దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొంది. వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల కోసం ప్రభుత్వం భూమిని కేటాయించిందని, ఆ భూమిని మోసపూరితంగా అన్యాక్రాంతం చేశారని ఈడీ వివరించింది. అరిలోవ పోలీస్ స్టేషన్ లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించింది.

# అసెంబ్లీ సమావేశాలకు జగన్ ను ఆహ్వానిస్తున్నా

- మొదటి పేజి తరువాయి

నాతవరం మండలానికి భారీగా నిధులు కేటాయించామని, తాండవ గేటు మరమ్మతు పనులు పూర్తి చేయించామని అయ్యన్నపాత్రుడు వివరించారు. పంట సీజన్ ప్రారంభమైన వెంటనే కొత్త గేటు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. పోలవరంపై తాండవ ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వెల్లడించారు. తాండవ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం రూ.2,900 కోట్లు అని అయ్యన్న పేర్కొన్నారు. తాండవ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.
అటు, నర్సీపట్నంలో ఇసుక అక్రమ నిల్వలను పట్టుకున్నామని, ఇసుక అక్రమ
నిల్వలకు మాజీ ఎమ్మెల్యే బినామీలే కారణమని ఆరోపించారు. ఇసుక అక్రమ నిల్వలకు రూ.18 కోట్ల జరిమానా పడిందని తెలిపారు. గుమ్మడిగొండ, అల్లిపూడిలో ఇసుక తవ్వకాల్లో దోపిడీ జరిగిందని అన్నారు.

# మహిళలకు సీఎం చంద్రబాబు దీపావళి కానుక

- మొదటి పేజి తరువాయి

ఉన్న చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంపై నేడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధికారులు, చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులతో సీఎం సమీక్షించారు. దీపం పథకం అమలు, విధివిధానాలపై సమీక్ష జరిపారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని....దీపావళి నుంచి సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగమైన దీపం పథకం అమలు గొప్ప ముందడుగు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దీపం పథకంతో ఈ దీపావళి పండుగ ఇళ్లల్లో వెలుగులు తెస్తుందని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా....పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగి, అర్హతగల ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని వర్తింప చేయాలని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.
ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 24 నుండి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేయాలని ఈనెల 31వ తేదీ నుండి గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీని జమచేయాలని, ఆ విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్థిక కష్టాలు ఉన్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని సిఎం అన్నారు. అర్హత గల ఏ ఒక్క లబ్ధిదారునికి ఈ పథకం రాలేదనే విమర్శ రాకుండా కట్టుదిట్టంగా కార్యక్రమాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో తొలుత రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 లు కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్ కు రూ.25ల సబ్సిడీ ఇస్తుండగా ప్రస్తుతం ప్రతి సిలిండర్ ధర రూ.851లుగా ఉందని వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.2,684 కోట్ల భారం పడుతుందని, అదే ఐదేళ్ళకు కలిపి రూ.13,423 కోట్ల భారం పడుతుందని వివరించారు.

## గడ్చిరౌలిలో భారీ ఎన్ కౌంటర్.. నలుగురు మావోయిస్టులు హతం

- మొదటి పేజి తరువాయి

అధికారులు వెల్లడించారు. కాగా, తహసీల్ కోర్చి అటవీ ప్రాంతంలో నక్సలైట్లు ఉన్నారన్న ఇంటలిజెన్స్ సమాచారంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. స్థానిక పోలీసులు, నక్సల్ వ్యతిరేక దళం సీ60 జవాన్లు కూంబింగ్ నిర్వహిస్తుండగా.. మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఈ క్రమంలో ఇరువైపులా నుండి కాల్పులు జరిగాయి. భద్రతా దళాల కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు హతం కాగా.. మరి కొందరు గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టుల కాల్పుల్లో ఓ జవాన్ గాయపడగా.. చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు. ఘటన స్థలంలో ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టుల వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.
కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, నక్సల్
ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా ఇటీవల భద్రతా దళాలు దూకుడు పెంచాయి. ఒక్క ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోనే గడిచిన నాలుగు నెలల్లో దాదాపు 150 మంది మావోయిస్టులు ఎన్ కౌంటర్‌లో హతమయ్యారు. గత నెల (సెప్టెంబర్)లో జరిగిన ఓ ఎన్ కౌంటర్‌లో దాదాపు 40 మంది మావోయిస్టులు ఒకేసారి మరణించడం గమనార్హం.

## ఏపీ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తికి కేంద్రం సానుకూల స్పందన

- మొదటి పేజి తరువాయి

ఆరా తీశారు. స్కిల్ సెన్సస్ పైలెట్ ప్రాజెక్టు పూర్తి కాగానే గుర్తించిన లోటుపాట్లు సరిచేసి రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని లోకేశ్ వివరించారు.
కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో లక్షలాది ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా స్కిల్ డెవలప్ మెంట్, స్కిల్ సెన్సస్ చేపట్టిందని తెలిపారు. స్కిల్ డెవలప్ మెంట్ లక్ష్యం చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, మంత్రిత్వశాఖల నుంచి ఏపీకి ఏమేం కావాలో వివరిస్తూ ఓ లేఖను మంత్రి నారా లోకేశ్ అందజేశారు. లోకేశ్ విజ్ఞప్తి పట్ల కేంద్రం సానుకూలంగా స్పందించింది. కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని కేంద్రమంత్రులు హామీ ఇచ్చారు. ఢిల్లీ కౌశల్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ తోపాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో గణేశ్ కుమార్, ఈడీ దినేశ్ కుమార్ పాల్గొన్నారు.

**మంత్రి లోకేశ్ కోరిన సంస్థలు, సహకారం వివరాలు...**

పబ్లిక్- ప్రైవేటు పార్టనర్ షిప్ మోడల్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ అమరావతిలో నెలకొల్పాలి.
వారణాసి, హైదరాబాద్ లలో విజయవంతంగా నడుస్తున్న మాదిరిగానే స్కిల్ ఇండియా ఇంటర్నేషన్ సెంటర్ ఇన్ అమరావతి కావాలి
గతంలోనే విశాఖపట్నంలో ఏడు ఎకరాలు కేటాయింపు జరిగిన చోట నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలి
మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ , అమరావతిలో నిర్మాణరంగం, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చేనేత-హస్తకళలు, విశాఖలో ఫార్మా లాబ్స్, నెల్లూరు, తిరుపతిలో ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ మ్యానుఫ్యాక్చరింగ్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాలు నెలకొల్పేందుకు స్కిల్ కౌన్సిల్ సహకారం అందించాలి.
పీఎంకేవీవై (ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన) కేటాయింపులు జరగాలి.
నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ వెబ్ సైట్లతో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అనుసంధానం చేయాలి.
గిరిజనుల నైపుణ్య శిక్షణ కేంద్రాలు నెలకొల్పేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలి

## కశ్మీర్ ఎప్పటికీ పాకిస్థాన్ గా మారబోదు

- మొదటి పేజి తరువాయి

కశ్మీర్ ఎప్పటికీ పాకిస్థాన్ గా మారబోదని వ్యాఖ్యానించారు.
గత 75 ఏళ్లుగా గొప్ప పాకిస్థాన్ ను తయారు చేసుకోలేకపోయారని... ఇప్పుడు ఏం చేయగలుగుతారని ప్రశ్నించారు. ఉగ్రవాదానికి ముగింపు పలకాలని... లేకపోతే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అమాయక ప్రజలను చంపుతుంటే... భారత్ తో చర్చలు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నించారు. జీవనోపాధి కోసం వచ్చిన పేద కార్మికులు, ఒక డాక్టర్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయారని... ఇది చాలా బాధాకరమైనదని అన్నారు.

## పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

చేసిన వ్యాఖ్యలతో హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నా యంటూ రామారావు అనే న్యాయవాది పిటిషన్ వేశారు. ఆధారాలు లేకుండా లడ్డూ నాణ్యతపై వ్యాఖ్యలు చేశారని తన పిటిషన్ లో రామారావు పేర్కొన్నారు.
మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా గ్యాగ్ ఆర్డర్ ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ పిటిషన్ ను విచారించిన కోర్టు పవన్ కు సమన్లు జారీ చేసింది. నవంబర్ 22న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని సమన్లలో పేర్కొంది.

## టీడీపీ కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసులు.. సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం, ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడి నివాసంపై దాడి కేసుల విచారణను సుప్రీంకోర్టు డిసెంబర్ 17కు వాయిదా వేసింది. అత్యున్నత న్యాయస్థానం నేడు ఈ కేసులను విచారించింది. ఈ రెండు కేసుల్లో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలు దేవినేని అవినాశ్, జోగి రమేశ్ సహా పలువురి పిటిషన్లపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. దీంతో వాటికి రిజాయిండర్ దాఖలు చేస్తామని, అందుకు కొంత సమయం కావాలని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం తదుపరి విచారణను డిసెంబర్ 17కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అప్పటి వరకు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న ఉపశమనం కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# ఉరుములు మెరుపులతో భారీ వర్షం

**వై రామవరం,పెన్ పవర్, అక్టోబర్ 21** : మండలంలో సోమవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో మండలంలో ఆది, సోమవారాలు భారీగా వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం నుండి ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో సాయంత్రం వరకు వర్షం కురిసింది. సోమవారం వారపు సంత కావడంతో వ్యాపారస్తులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు







# శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు

వెంకన్న కు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు దంపతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 21** కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం లో శ్రీవారి 12 వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం మొదటి రోజు స్వామి వారు శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 9:30 ని స్వస్తి వచనము, విశ్వక్సేన పూజా కార్యక్రమం పుణ్యహ వచనములు,బుత్విక్ వరుణ, దీక్షారాధన అగ్ని ప్రతిష్టాపన అనంతరం అకల్మష హెూమం, దిక్ దేవత బలిహరణ, విశేషార్చన తో స్వామి వారిని నీరాజనం మంత్రపుష్పంతో స్వామివారిని ఎంతో ఘనంగా అర్చకులు నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు, ఆలయానికి విచ్చేశారు.వీరిని ఆలయం మర్యాదలతో స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండారు సత్యానంద రావు దంపతులు ఆలయ ఉప కమిషనర్ ఎన్ఎస్ చక్రధర్ రావు దంపతులు,స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ కోనసీమ తిరుమల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు ఆలయ అధికారులు చేశారని అన్నారు. సాయంత్రం ఆలయ సన్నిధి లో విశ్వక్సేన పూజ పుణ్యవంచనము మృత్సంగ్రహణ,శాల విహరణ అంకురార్పణ వాస్తు పూజ అగ్ని మధనం,త్రేతాగ్ని ప్రయాణము వాస్తు హెూమం ధ్వజారోహణము, బలిహరణ మంత్రపుష్పములు స్వామివారికి సమర్పించారు. స్వామి వారి బ్రహ్మోత్సవం మొదటరోజులు ఎంతో అంగరంగ వైభవంగా సాంప్రదాయమైన సంస్కృత వాయిద్యాలు,డబ్బులతో ఎంతో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయమంత విద్యుత్ దీపాలతో మిరమిడ్లు కల్పించేలా వచ్చిన భక్తులు కనువిందు చేశాయి. స్వామివారి పరవాసుదేవ అలంజరణ తో శేష వాహన సేవలో ఆలయం మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు దంపతులు అతను సోదరుడు,లొల్ల గ్రామ సర్పంచ్ కాయలు జగన్నాధ రావు, మెర్లపాలెం సర్పంచ్ మెర్ల శ్రీరామ్ చంద్ర మూర్తి, ముళ్ళపూడి భాస్కరరావు, పేర్చర్ల పాలం రాజు వర్మ, మెర్ల నాగేశ్వరరావు,మద్దూరు సుబ్బారావు, గ్రామ ప్రజలు,భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్వసిత కుటుంబాలకు దిక్కెవరు..



గిరిజన,గిరిజనేతరాలకు పోలవరం శాపం.. నిర్వాసితుల తలరాతలు శూన్యం.



**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్21:** మండలంలో 44గ్రామాలు పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురైన విషయం అందరికి తెలిసిందే.అయితే కొండమోదలు ఆర్.అండ్.ఆర్ పునరావాసకాలనిలో గల నిర్వాసితుల గోడు వినేవారు లేరు,తలెత్తి చూసేవారూలేరు. అధికారులు మారుతున్నారు,కలెక్టర్ లు మారుతున్నారు,ప్రభుత్వాలు మారుతున్నాయి,కానీ నిర్వాసితులకు న్యాయం జరగటం లేదు.గతంలో గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇల్లు తగలపడిపోతే కట్టుబట్టలతో మిగిలిన కుటుంబం 2012లో కొత్త రేషన్ కార్డ్ ఇవ్వటం జరిగింది.ఇంటి యజమాని చనిపోగా భార్య మరియు ముగ్గురు పిల్లలతో జీనం సాగిస్తుంది.అయితే పోలవరం ఇరిగేషన్ ప్రాజక్ట్ పుణ్యమాని సదరు రెవెన్యూ అధికారులు ఎంక్వైరీకి వచ్చిన వారు సమస్య చెప్పిన ఆధారాలు లేవు అని రాసేయటం తో ముగ్గురు పిల్లలకు అలానే తల్లికి ఎటువంటి నష్టపరిహారం అందకపోవటం గమ నార్హం.వందలసార్లు అధికారుల చుట్టూ తిరగటం అర్జీలు పెట్టడం ప్రతీసారి అధికారులు చేసిన సర్వే కేవలం ఆధారాలు లేవు అని రాసెయ్యటం మాత్రమే తప్ప సదరు గిరిజన కుటుంబాలకు అప్పటి రెవెన్యూ సిబ్బంది చేసిన తప్పిదం వల్ల వందల కుటుంబాలు నాశనం అయ్యాయి.ముగ్గురు కుమారుల్లో ఇద్దరకు పెళ్లిళ్లు ఐపోయాయి ఇంకొకరు పెళ్ళికి సిద్ధంగా వున్నారు .అలానే సదరు తల్లి కుమారులు అందరు కలిసి ఒకే అద్దె ఇంట్లోనే అద్దె చెల్లించుకుంటూ ఈ నాలుగు సంవత్సరాలు గా ఇబ్బందులు పడుతూనే వున్నారు.44గ్రామాల్లో ప్రతి పునరావాసంలో భూమికి నష్టపరిహారం,పునరావాసాలు,ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ,వసతులు ఏర్పాట్లుచేస్తానని, దళారులు,అధికారులు ఒక తాటిపైకి వచ్చి ప్యాకేజీ ఇప్పిస్తా అంటూ ఒక్కొక్క బాధితుల దగ్గర నుండి సుమారు 10,000 నుంచి 25000 రూపాయలు వసూళ్లుచేశారు.భూములకు నష్టపరిహారం పేరు చెప్పుకుని పర్సెంటేజ్ లు వసూళ్లు పై మొదలైన సమస్యల పై డోర్ టు డోర్ వెళ్లి పూర్తి స్థాయిలో డాక్యుమెంట్రీ తయ్యారు చేసే భాద్యత తీసుకుని వచ్చేనెలలో నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీషదేవీ ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితులుకు సంబందించిన సమస్యలపై ప్రత్యేక కమిటీ వేసి విజిట్ చెయ్యాలని ప్రతిఒక్కరికి న్యాయం చెయ్యాలని జనసేన మండల అధ్యక్షుడుగా చారపు వెంకటరాయుడు భాద్యత తీసుకుంటామని తెలియజేశారు.

# జగ్గంపేటలో ప్రతీ ఇంటికి రెండు కుళాయిలు





● పల్లె పండుగలో ఎమ్మెల్యే నెహ్రూ, జనసేన ఇంచార్జి రమేష్

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 21:** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా సోమవారం జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తొలుత జగ్గంపేట గ్రామం సచివాలయం2, సచివాలయం 1, సచివాలయం 3 పరిధిలో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు, సీతానగరం, గొల్లలగుంట గ్రామాలలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్లకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట పంచాయతీ పరిధిలో రూ.3.28 కోట్ల నిధులతో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. రెండో సచివాలయం కు ఒక కోటి 33 లక్షలు, ఒకటవ సచివాలయంకు 40 లక్షలు, మూడవ సచివాలయం కు 65 లక్షలు, ఈ పంచాయతీ లో గల సీతానగరం గ్రామానికి 70 లక్షలు, 5వ సచివాలయంలో గల కాపు కళ్యాణ మండపం నుండి జగన్ కాలనీకి 80 లక్షలతో రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంటలో 35 లక్షలతోనూ పనులు ప్రారంభిస్తున్నామని జగ్గంపేట పంచాయతీకి డ్రైన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి చేయడానికి 12 కోట్ల రూపాయలు కావాలని నివేదికలు పంపించడం జరిగిందని కానీ డ్రైన్లు కు ఇంకా మంజూరు కాలేదని పిడి వెంకటలక్ష్మి అన్నారు. కలెక్టర్ తొందరలోనే ఇస్తామన్నారన్నారు. అదే విధంగా జగ్గంపేట గ్రామానికి ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు, వాడుకోవడానికి నీళ్లు వేర్వేరుగా రెండు కులాల ద్వారా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటికి 2 కులాయి కలెక్షన్లు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ప్రజల అవసరాలు తీర్చేందుకే ఈ పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ రమేష్, ఏపీవో కృష్ణం రాజు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, అత్తులూరి నాగబాబు, బచ్చల సుధీర్, బస్వా చినబాబు, సూరంపాలెం బాలు, మరిసే రామకృష్ణ, దీపు, గంధం శ్రీనివాస్, సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట/రావులపాలెం, పెన్ పవర్ ,అక్టోబరు21:** పేదలకు ఆప్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని కొత్తపేటఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు.వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గం పరిధిలోని పలువురికి సోమవారం నాడు రావులపాలెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శాసనసభ్యులు బండారు చెక్కులను పంపిణీ చేశారు. రావులపాలెం గ్రామానికి చెందిన నీలా పద్మినికి 39,161 రూపాయలు,విశ్వనాథుల అనంతలక్ష్మికు 1,00,000 రూపాయలు,బిళ్ళకుర్రు గ్రామానికి చెందిన వాకాడ వీర వర్షిణికి 20,500 రూపాయలు ,కొత్తపేటకు చెందిన కాండ్రేగుల మహేశ్వరరావుకు 20,675 రూపాయలు, వాడపాలెంకు చెందిన బండారు వెంకటేశ్వరరావుకి 69,900 రూపాయలు,మోడేకుర్రుకు చెందిన గుత్తుల రజనీకి 28,125 రూపాయలు,ఏనుగుమహల్ కు చెందిన దొంగ శశి ప్రియకు 30,786 రూపాయలు, మోదుకూరుకు చెందిన చంద్రు రాజుకు 86,157 రూపాయలు, మోడేకుర్రుకు చెందిన దున్నే దుర్గకు 18,000 రూపాయలు,కొమరాజులంకకు చెందిన ములగవేటి లీలకు 27,070 రూపాయలు,ఈతకోట గ్రామానికి చెందిన కముజు వెంకటరమణకు 95,134 రూపాయల చెక్కులను సత్యానందరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 5లక్షల35వేల508 ఐదు వందల ఎనిమిది రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. పేదలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ,టిడిపి మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామరావు , చిలువూరి సతీష్ రాజు, రాచకొండ శ్రీనివాస్,కాసా విజయ సాగర్, పొనుగుపాటి శ్రీనివాస్,మాసాబత్తుల ఆనందరావు,గుర్రాల నాగభూషణం, రెడ్డి శ్రీనివాస్,రాచకొండ సతీష్ ,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరోగమనం నుంచి పురోగమనానికి.... ఎమ్మెల్యే నల్లమిల్లి...





**అనపర్తి,పెన్ పవర్,అక్టోబర్21:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో తిరోగమనం పాలయ్యిందని దానిని పురోగమనం వైపు తీసుకువెళ్లడానికి కూటమి ప్రభుత్వం నేతృత్వంలో చంద్రబాబు నాయుడు సర్వశక్తులు వడ్డి పోరాడాల్సి వస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెదపూడి మండలం పైన, వేంద్ర,సంపర,శహాపురం, కైకవోలు,పెదపూడి,కరకుదురులలో, రంగంపేట మండలం కోటపాడు, వెంకటాపురం, సుభద్రంపేట, దొడ్డిగుంట, సింగంపల్లి, మర్రిపూడి, నల్లమిల్లి గ్రామాలలో కోట్లాది రూపాయల విలువచేసే అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్ర అభివృద్ధిని గత ప్రభుత్వం నాశనం చేసిందని ఆ పరిస్థితి నుంచి అభివృద్ధి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకునే స్థితిలో ఉన్నామని రామకృష్ణారెడ్డి అన్నారు. అలవి కానీ అప్పులు చేసి తన సొంత ఖజానాను నింపుకోవడానికి ప్రయత్నం చేశాడు తప్ప ప్రజల ప్రభుత్వం యొక్క అభివృద్ధిని గాని ఇబ్బందులు కానీ పట్టించుకోని పరిస్థితుల్లో రాష్ట్రాన్ని గాలికి వదిలేసాడు అన్నారు. జగన్ రెడ్డి చేసిన దాష్టీకాన్ని ప్రజలు గుర్తించి ఇంటికి సాగనంపడం జరిగిందని, అతగాడు ఇంటి ముఖం పట్టిన ఇబ్బందులు వెంటాడుతున్నాయని వాటి నుంచి బయటపడడానికి ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా అమలు చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

పెదపూడి మండలం సంపరలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్య%శ్రీ% తో పెయ్యా దూడల ఉత్పత్తి పథక%శ్రీ% మరియు ఉచిత గర్భకోశ వ్యాధులు చికిత్స శిబిరం ను రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. పెదపూడి పిఎసిఎస్ ఆవరణలో "రైతు" సేవ కేంద్రాల ద్వారా ఖరీఫ్ సీజన్ 2024-25" ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్ డి ఏ నాయకులు,పెదపూడి మండల ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విప్రోలో ఉద్యోగాలు సాధించిన శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ విద్యార్థులు...





**అనపర్తి,పెన్ పవర్,అక్టోబర్21:** స్థానిక శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీలో తాజాగా జరిగిన విప్రో క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఐదుగురు విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి తెలిపారు. విప్రో కంపెనీ నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో సాపిరెడ్డి పావనిదుర్గ, తాడి ఉమాసిరిమహాలక్ష్మి, యాదాల రేణుక, వల్లూరి సంగీత, కర్రి సత్యవేణి బిజినెస్ ట్రైనీలుగా ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఇంకా అనేక మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపిక అవ్వాలని, ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవిలత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజ్ మల్లంపూడి ప్రిన్సిపాల్ ఎన్. నవీన్, ఎమ్.ఎన్.ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి, సత్యభామ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అమన్ రషీద్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.





## నిస్వార్థ సేవకులు కూటమి నాయకులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,అక్టోబర్ 21:** నిస్వార్థ సేవకులు కూటమి నాయకులని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం వల్లూరుపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఆయన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో చిన్న సన్న కారు రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. చిన్న చిన్న సమస్యలుంటే మరోసారి సర్వే చేయించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. స్థానిక సచివాలయాలతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో సర్వే ద్వారా భూ సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్థానిక నాయకులు ఏ పార్టీ వారైనా తమ సొంత ఊరి అభివృద్ధికి తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనని ఎన్నికల అనంతరం అందరూ కలిసి పనిచేసే అభివృద్ధి దిశగా కృషి చేయాలి అన్నారు. వల్లూరిపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. 100 కోట్ల రూపాయల ప్రణాళికలతో ముఖ్యమంత్రికి అర్జీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, సర్పంచి దంగేటి రామారావు, జనసేన మండల అధ్యక్షుడు పుల్లాబాబి, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు, కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, కొనకల్ల హరినాథ్, అడబాల నారాయణమూర్తి, తహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జ్ డిఎల్పిఓ బాలాజీ వెంకటరమణ, మండల సర్వేయర్ రౌతు రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భూ రీ సర్వే అభ్యంతరాలపై గ్రామసభలు

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 21:** జగ్గంపేట మండలంలో భూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో వాటిపై అభ్యంతరాల స్వీకరణకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని జగ్గంపేట తహసిల్దార్ జెవిఆర్ రమేష్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. దీనికి సంబంధించి జగ్గంపేట మండలంలో ఈనెల 22న సీతంపేట, 23న సీతానగరం, 24న ఇర్రిపాక, 25న రామవరం, 26న గుర్రంపాలెం గ్రామ సచివాలయాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. గ్రామ సభలకు ప్రజలు హాజరై తమ అభ్యంతరాలు తెలపవచ్చని తహసీల్దార్ రమేష్ పేర్కొన్నారు.

## రామచంద్రపురంలో భారీ అన్నదానం



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, అక్టోబర్ 21:** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వెలిసినటువంటి శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల అనంతరం సోమవారం రామచంద్రపురం గ్రామంలో జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి భక్తులకు తుమ్మలపల్లి రమేష్ ఇంటి దగ్గర బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అయ్యప్పస్వామి భక్తులు, భారీగా జనం హాజరయ్యారు.

## సర్పంచుల సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన సర్పంచ్ లు



**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 21:** రాష్ట్ర సర్పంచుల సమైక్య ఆదేశాల మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాసర్పంచుల సమైక్య ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తూ గ్రామంలో ఒక సచివాలయం ఉండే విధంగా. ఉద్యోగులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పనిచేయాలని. ఉద్యోగులకు జీతం ఇచ్చేది ఒకరు. వారిని పనులు చేయమని ఆదేశించేది మరొకరు. హాజరు చూసేది ఒకరు.. గ్రామంలో సచివాలయాలు ఎక్కువగా ఉండటంతో ఉద్యోగులు నియమకం వారికి పని లేకుండా పోయింది. దీంతో ఎవరి ఆదేశాలు పనిచేయాలన్న దానిపై ఉద్యోగులలో సందిగ్ధత నెలకొన్నదనీ. ఇదంతా రాజ్యాంగ విరుద్ధమని సర్పంచులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే తమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగిందని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కోనసీమ జిల్లా సర్పంచుల సమైక్య అధ్యక్షులు నాగబత్తుల శాంతకుమారి సుబ్బారావు. పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమైక్య అధ్యక్షులు అడబాల తాతకాపు.పెద్దిరెడ్డి రామచంద్రరావు. కరాటం ప్రసన్న ప్రవీణ్. పెనుమాల సునీత ఏడుకొండలు.జాలెం రమణకుమారి. జె సావిత్రి. గంగుమల్ల ఏసుబాబు. సలాది బుచ్చిరాజు. పందిరి విజయ శ్రీను. గుత్తుల చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు

## పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 21:** జగ్గంపేట-కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ ఈ సోమవారం గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ యిప్పర్ల బాబురావు (బాబ్జి) జ్ఞాపకార్థం వారి కుమారుడు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి యిప్పర్ల సురేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహ వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, దాపర్తి సీతారామయ్య, గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కేతిన వెంకన్న చౌదరి, విప్పర్ల వీర్రాజు, సుంకపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బి.సి కాలనీ ప్రజలకు నిత్య వసర సరుకులు పంపిణీ



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.21:**మండలంలోని బి.సి కాలనీ గ్రామంలో ఎ.ఎస్.డి.ఎస్. సిబ్బంది.ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి,మురుగు కాల్వలు చేతి పంపులు వద్ద సోమవారం శ్రమదానం ద్వారా పరిశుభ్రం చేయడం జరిగింది. అనంతరం స్థానిక తహసీల్దారు సరస్వతి,ఎం.పి.డి.ఓ శశిభూషణం ద్వారా ఎనబై ఒకటి కుంటుంబాలకు నిత్య వసర సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ డైరెక్టర్,గాంధీబాబు మాట్లాడుతూ గృహల చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,గోదావరి వరదల సమయంలో జీవనో ఉపాధి లేక పోవడంతో వరద బాధితులు నానా ఇబ్బందులు పడ్డారు.గోదావరి వరదలు తగ్గిన తర్వాత బి.సి కాలనీ గ్రామ ప్రజలు రహదారి చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా చేసినందుకు బి.సి కాలనీ వాసులకు పది కేజీల బియ్యం,మూడు కేజీల కందిపప్పు,బెడ్ షీట్స్,టవల్స్, దుప్పట్లు లను ఎనబై ఒకటి కుటుంబాలకు ఉచితంగా అందించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దారు సరస్వతి,స్థానిక ఎం. పి.డి.ఒ.శశిభూషణం ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది.ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,అక్టోబర్21:**భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్ అన్నారు. మాధవరంలోని గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సమితి సమావేశం గంధం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలని డిమాండ్ చేశారు. ఇసుక సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా యాప్ రూపొందించాలని ఇప్పటివరకు విధివిధానాలు సరిగ్గా లేకపోవడం వల్ల కార్మికులు పని లేక తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. సంఘ జిల్లా కార్యదర్శి పి ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డును అమలు చేయాలని అన్నారు. పెండింగ్ క్లైములుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ రంగాన్ని నిర్వీర్యం చేసిందని దానివల్ల కార్మికులు రోడ్డున పడ్డారని విమర్శించారు. కార్మికుల పట్ల సానుకూలత లేకపోవడం వల్లే జగన్ ప్రభుత్వం ఓటమి చెందిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు సామాన్యుని పట్ల వ్యతిరేక ధోరణి అవలంబిస్తున్నారని ఆయన విమర్శించారు. ఏ ఐ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులు సమిష్టి పని విధానం, సమిష్టి పోరాటాలు చేస్తే ఈ ప్రభుత్వమైనా మన సమస్యల పరిష్కారం చేయడానికి ముందుకు వస్తుందని ఆయన అన్నారు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కోడే సాయి బాలాజీ గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి కంకిపాటి రాజు సహాయ కార్యదర్శి నూకల సత్యనారాయణ రుద్రా శ్రీనివాస్ ఈ పోతురాజు ఎల్ ఆంజనేయులు జి హనుమంతు సిద్ది రెడ్డి సత్యనారాయణ గంధం పోసిబాబు సిలి నాగరాజు పలివేల వెంకట్రావు వివిధ గ్రామాల నుండి భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## అవయవదానంపై అవగాహన సదస్సు






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 21 :**డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఒక కార్యశాల శరీర మరియు అవయవదానం కార్యక్రమమును సావిత్రిబాయి పూలే చారిటబుల్ ట్రస్ట్ విశాఖపట్నం (%ూ్రాజుజు%) వారి సమన్వయంతో సోమవారం కళాశాల సెమినార్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్కే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సీతామహాలక్ష్మి చైర్పర్సన్ (%ూ్రాజుజు%) మరియు శ్రీ.వి.వినోద్ బాలు, ప్రిన్సిపల్ సెక్రెటరీ (%ూ్రాజుజు%) రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతామహాలక్ష్మి బ్లడ్ డొనేషన్, ఆర్గాన్ డొనేషన్ మరియు బాడీ డొనేషన్ గురించి వాటి యొక్క ఆవశ్యకత గురించి చాలా విపులంగా చర్చిస్తూ మనుషుల ప్రాణాలను కాపాడటానికి పైన చెప్పబడిన మూడు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని నొక్కి వక్కాణించారు. అంతేకాకుండా విద్యార్థులందరూ వీటిని గురించి అవగాహన కల్పిస్తూ అవయవ దానం, రక్త దానం %ఉ% నేత్ర దానం లో ఎక్కువ మంది పాల్గొనే లాగా ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి. ఎం. శ్రీలక్ష్మి, లెక్చరర్స్ మరియు విద్యార్థులు చాలా యాక్టివ్ గా ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. ఇంగ్లీష్ విభాగాధిపతి ఎం శ్రీలక్ష్మి మరియు ఆంగ్ల అధ్యాపకులు విద్యార్థులు రిసోర్స్ పర్సన్స్ గా వచ్చిన డాక్టర్ సీతామహాలక్ష్మి లు వినోద్ బాలు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.


# వైద్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 21:**వైద్య మిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ వైద్య మిత్ర కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు వారు సోమవారం కలెక్టర్ నాగరాణికి వినతి పత్రం సమర్పించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని ఇన్సూరెన్స్ విధానంలోకి మార్పు చేసినా అందులో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది అందరిని పరిగణనలోనికి తీసుకోవాలని కోరింది. సమాన పనికి సమాన వేతనం అమలు చేసి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపింది. ట్రస్ట్ ఫీల్డ్ సిబ్బందికి నిర్వహించిన వన్ టైం పరీక్షను ఉపసంహరించుకోవాలని కోరింది. ఫీల్డ్ సిబ్బంది అందరికీ అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేసింది చనిపోయిన సిబ్బందికి 15 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా కల్పించాలని కోరింది. ఉద్యోగ విరమణ పొందుతున్న సిబ్బందికి 10 లక్షల రూపాయలు గ్రాట్యుటి ఇవ్వాలని డిమాండ్ చేసింది. వినతి పత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర యూనియన్ కోశాధికారి రామ్మోహన్, యూనియన్ లీడర్ రాంబాబు, రాజేంద్ర, గంగరాజు, నాగచార్యులు, శంకర్ , భీమరాజు, రసూల్, ముత్యాల రాజు తదితరులు ఉన్నారు.



## అనపర్తి మండలం రామవరంలో

**పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఎమ్మెల్యే నల్లమిల్లి...**



**అనపర్తి,పెన్ పవర్,అక్టోబర్21:**గడచిన సార్వత్రిక ఎన్నికలలో అనుకోని పరిస్థితులలో భారతీయ జనతా పార్టీ టికెట్టు దక్కించుకుని పోటీ చేసి గెలుపొందిన తాను పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని అనపర్తి బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అనపర్తి మండలం రామవరం లో రామకృష్ణారెడ్డి స్వగృహానికి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శివరామకృష్ణంరాజు మరికొందరు కలిసి రామకృష్ణారెడ్డికి భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. మోదీ, జేపీ నడ్డా నాయకత్వంలో సభ్యత్వం తీసుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. అనపర్తి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ యం.శివరామకృష్ణ%శీ%రాజు చేతులమీదుగా క్రియాశీల సభ్యత్వాన్ని రామకృష్ణారెడ్డి స్వీకరించారు.

## శ్రీనివాస్ యాదవ్ కు జక్కంపూడి రాజా పరామర్శ



**రాజమహేంద్రవరం,పెన్ పవర్, అక్టోబర్ 21:**ఈవేళ దినపత్రిక సంపాదకులు టి శ్రీనివాస్ యాదవ్ కు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి తురాల సింహాచలం మృతి నేపథ్యంలో సంతాపం తెలిపారు. సోమవారం రాజమహేంద్రవరం పోస్టల్ కాలనీలోని శ్రీనివాస్ యాదవ్ ఇంటికి చేరుకున్న జక్కంపూడి రాజా స్వర్గీయ సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తల్లిని కోల్పోవడం కోలుకోలేని సంఘటనని రాజా శ్రీనివాస్ యాదవ్ తో అన్నారు. శ్రీనివాస్ యాదవ్ ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు షేక్ శుభాన్ వల్లి,ఎం అశోక్,శివ ఎలమంచిలి త్రయంబక రావు, అల్లు సత్తిబాబు, పెదపాటి నానాజీ తదితరులు ఉన్నారు.

జేగురుపాడు గ్రామంలో.....

కడియం మండలం జేగురుపాడు గ్రామం నందు దుర్వాశుల సాయి సుబ్రహ్మణ్యం ఆయన సతీమణి రామలక్ష్మి ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంగా జక్కంపూడి రాజా వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జేగురుపాడు సర్పంచ్ స్టాలిన్ ఎంపిటిసి ఆకుల సుధాకర్,నాగిరెడ్డిశివాజీ కొత్తపల్లి శివాజీ,పలపర్తి పండు మునియ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## 23న " దివీస్ లాబ్స్" ప్రాంగణ ఎంపికలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 21 :**గవర్నమెంట్ కళాశాల(అటానమస్), రాజమహేంద్రవరం నందు ఈనెల 23న 10 గంటల నుండి 2020 నుండి 2024 వ సంవత్సరములలో డిగ్రీ అనగా బి.ఎస్సీ కెమిస్ట్రీ/బీ.ఫార్మసీ/ ఎం.ఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ)/ఎం.ఫార్మసీ( %ూూడ=ూా%)/ బీ.టెక్ కెమికల్ ఏదేని అర్హత కలిగిన మరియు పాసైన పురుష విద్యార్దులకు మాత్రమే ప్రముఖ బహుళ జాతి సంస్థ అయిన " దివీస్ లాబ్స్" నందు ట్రైనీ సూపర్వైజర్/గ్రాడుయేట్ అప్రెంటిస్ పోస్టులకు తమ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కే పత్రికా ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్దులు ఆ రోజు ఉదయం 10 గంటలకు తమ అర్హత ఒరిజినల్ మరియు జిరాక్సు కాపీలతో, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలుతో హాజరు కావచ్చునని కళాశాల జే.కే.సి కోఆర్డినేటర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి తెలిపారు.

## చంటియ్య మృతి నర్సరీ రంగానికి తీరని లోటు



"పుల్లా" కుటుంబానికి జక్కంపూడి పరామర్శ..

**కడియపులంక, పెన్ పవర్, అక్టోబర్ 21:**కడియపులంక గ్రామంలో ఇటీవల మృతిచెందిన శ్రీ సత్యదేవ నర్సరీ అధినేత మరియు సర్. ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా సత్యనారాయణ (చంటియ్య) కుటుంబాన్ని సోమవారం నాడు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించారు.కీర్తిశేషులు పుల్లా సత్య నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ కడియం ప్రాంతంలో నర్సరీ అభివృద్ధికి పుల్లా సత్యనారాయణ ఎన్నో సేవలు అందించారని అయిన మృతి నర్సరీ రంగానికి తీరనిలోటు అన్నారు. దివంగత చంటితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.పుల్లా సోదరులకు మరియు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లా ఆంజనేయులు, తిరుమల శెట్టి శ్రీను,కొత్తపల్లి శివాజీ, సాయిరామ్ తది తరులు పాల్గొన్నారు.

## నేడు రెండు చోట్ల జాబ్ మేళాలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 21 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధిసంస్థ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 22న తూర్పు గోదావరి జిల్లాలో రెండు చోట్ల స్కిల్ హబ్స్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారి గంటా సుధాకర్ జిల్లా ఉపాధి కల్పన అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియచేశారు. కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మరియు రాజానగరం ఎంపిడిఓ ఆఫీసు లో ఈ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం అని తెలియచేశారు.

రాజానగరం ఎంపిడిఓ ఆఫీసు లో జాబ్ మేళా కు యస్ వి బి నిది లిమిటెడ్, లైఫ్ మెడికల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ , టీవియస్ %ఉ% యంజి మోటార్స్ కంపెనీలు పాలుగొంటున్నాయి అని తెలిపారు. మరిన్ని వివరాలకు 8328507473 కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్,అపోలో ఫార్మసీ, వరుణ్ మోటార్స్, ఇన్నోవాసోర్స్, జస్ట్ డైల్ కంపెనీలు పాలుగొంటునై- కొవ్వూరు వివరాలకు 7306232373 కాల్ చేయవచ్చునని తెలిపారు.

## ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన ఆరోగ్యశాఖ జాయింట్ కమిషనర్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 21:**స్థానిక ప్రభుత్వాసుపత్రిని వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్ సోమవారం తనిఖీ చేశారు. ఇటీవల ఆస్పత్రిలో చేరిన గర్భిణి ప్రసవించిన సంఘటన పాఠకులకు విధితమే. సంఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు పరిశీలించి రోగులతో మాట్లాడారు. సిబ్బంది పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్యూటీ అసిస్టెంట్ నిర్లక్ష్యం వల్ల గర్భిణీ మంచంపై ప్రసవించిందని తెలిపారు. అలసత్వానికి కార్యకులైన వారిపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కమిషనర్ తెలిపారు. ఆస్పత్రిలోని సిబ్బంది నిర్లక్ష్యం అధికంగా ఉందని స్పష్టం చేశారు. సిబ్బంది కొరతపై మంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఆసుపత్రిలో సామగ్రి మందులు కొరతపై ప్రతిపాదనలు తీసుకున్నామని చెప్పారు.

## అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



**కడియం, పెన్ పవర్, అక్టోబర్ 21:** కడియం మండలం మురమండ గ్రామంలో గత ఎన్నో యేళ్ళక్రితం పూర్వీకులు నిర్మించిన శ్రీ మాచరమ్మ అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరడంతో అదే గ్రామానికి చెందిన ప్రత్తిపాటి జానకిరామయ్య, శాంతి కుమారి ప్రోత్సలంతో సోమవారం ఉదయం ప్రత్తిపాటి వెంకట జనార్ధన చౌదరి, వీరభద్రేశ్వరి ఎన్నారై దంపతులు ఆలయ పునఃనిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గోమిదరాజుల వెంకట శాస్త్రి, రాధాకృష్ణ శాస్త్రి మంత్రోచ్చారణలతో ప్రాంగణంలో హెూమం నిర్వహించి ఆలయ శంకుస్థాపన గ్రామ ప్రముఖుల మధ్య నిర్వహించారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా విరాళాలతో నిర్మించే అమ్మవారి ఆలయ నిర్మాణం ఆధునిక సౌకర్యాలతోభక్తులకు అందుబాటులో ఉండేలాగా మాచరమ్మ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి రామారావు చౌదరి, ప్రత్తిపాటి మాచారావు, ప్రత్తిపాటి శ్రీరామూర్తి, మద్దిపాటి కృష్ణమూర్తి, ప్రత్తిపాటి సూర్యనారాయణ, జగపతి ప్రసాద్, గద్దె వీర్రాజు, ప్రత్తిపాటి వెంకట రామయ్య చౌదరి, జాస్తి సీతారామయ్య పలువురు గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



# పోలీసు అమరవీరులు చిరస్మరణీయులు కలెక్టర్ నాగరాణి





**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్- 21:** మాతృభూమి భద్రత కోసం ప్రజల రక్షణ కోసం అహర్నిశలు నిస్వార్థ సేవలందించేవారే పోలీసులని.. పోలీస్ అమరవీరులు చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని సోమవారం భీమవరం మార్కెట్ యార్డ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరయ్యారు.. తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోసేనురాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పోలీస్ అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలను వుంచి, వారిని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశ భద్రత కొరకు ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు.ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో, నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమ సమాజ నిర్మాణానికి పోలీసులు కంకణబద్ధులై విధులను నిర్వహిస్తున్నారన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన స్వర్గీయ కె.ఎస్.వ్యాస్, ఐ.పి.ఎస్, పరదేశినాయుడు, ఐ.పి.ఎస్, ఉమేష్ చంద్ర, ఐ.పి.ఎస్., మొదలైన అనేక మంది పోలీస్ అధికారులు, జవానులు సంఘవిద్రోహ శక్తులైన మావోయిస్టులు, తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మతతత్వ తీవ్రవాదులు మరియు శత్రు దేశాల ఉగ్ర దాడులలో ప్రాణాలు అర్పించారన్నారు.అమరులైన పోలీసుల యొక్క త్యాగనిరతి స్ఫూర్తిదాయకం అని, పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ వారి నుండి స్ఫూర్తిని పొందాలన్నారు. పోలీసుల విధినిర్వహణ వలన సమాజ మనుగడ సులభతరం అవుతుంది అన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ మేము విధి నిర్వహణ పరమావదిగా భావిస్తాం అని అన్నారు.విధి నిర్వహణలో నిమగ్నమై, నిస్వార్థంగా, అహర్నిశలు మన సేవలను సమాజానికి అందిస్తూ, సమాజ భద్రతే లక్ష్యంగా, శాంతిభద్రతలను కాపాడుతూ, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని, దేశభద్రతను కాపాడటానికి మా ప్రాణాలను సైతం లెక్క చేయమని, దేశ సర్వభౌమాధికారత్వం కాపాడతామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ దేశం కోసం, రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పోలీసులు చిరస్మరణీయులు అన్నారు. ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజల్లో అభిమానం గౌరవం పొందేలా ప్రతీ పోలీసు విధులు నిర్వహించాలన్నారు.మన జిల్లాలోని విధినిర్వహణలో అమరులైన 4 గురు పోలీసులు ఎ.నాగేశ్వరరావు, డి.పీటర్, డి.హెచ్.వి.జి శ్రీనివాస్, ఎస్.వి.ఎస్.ఎన్ ఆచార్యులు నలుగురు పోలీసు ఉద్యోగులు ప్రత్యర్థి దాడులులో అమరులై ప్రాణాలు అర్పించారని తెలిపారు వారి సేవలు గుర్తుచేసు కోవడం మన భాధ్యతని వారికి ఘనంగా నివాళులర్పించి వారి త్యాగాలకు గుర్తుగా వారి కుటుంబాలకు జ్ఞాపకాలను అందజేసీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, అదనపు ఎస్పీ నాదెళ్ల బాలాజీ మారుతి మురళీకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ఎస్ కుమారేశ్వరన్, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.సత్యనారాయణ, భీమవరం డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య, తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, , భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రావి రాంబాబు, పోలీసు అధికారులు, పోలీసులు, విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబ సభ్యులు, ప్రజలు, పట్టణ వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వరుపుల జన్మదిన వేడుకలు.




**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 21:** ప్రతిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు జన్మదిన వేడుకలు వైసీపీ శ్రేణుల ఘనంగా నిర్వహించాయి. మండల పరిధిలోని లింగంపర్తి గ్రామంలో ఆయన స్వగృహం నందు సోమవారం నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన ధర్మారం గ్రామానికి చెందిన ముదునూరి మురళీ కృష్ణంరాజు హాజరయ్యారు. ఆయన స్వగ్రామం ధర్మవరం నుండి లింగంపర్తి పార్టీ నాయకులు,కార్యకర్తలతో భారీగా తరలి వెళ్లి మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావుకి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి,భారీ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ రాజకీయంగా అపార అనుభవం ఉన్న సుబ్బారావు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ త్వరలోనే బలం పుంజుకుంటుందని అన్నారు. ఆయన పలు పదవులు చేపట్టినప్పటికీ ఎప్పుడు నిరాడంబరంగానే ఉన్నారన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేయడంతో పాటు వివిధ రకాల పదవులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజా మన్ననలు పొందిన ప్రజా నాయకుడు వరుపుల సుబ్బారావు అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు అభిమానులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జీ.వీ.వీ.ఎస్ ఇన్ఫ్రా అమెరికన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ నూతన వెంచర్ ప్రారంభోత్సవం





**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 21 :**రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం బొమ్మూరు ప్రాంతంలో బుద్దాల డవలపర్స్ ఆధ్వర్యంలో జీ వీ వీ ఎస్ ఇన్ఫ్రా అమెరికన్ సిటీ 20ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నూతన ప్రారంభోత్సవం సందర్భంగా మెగా కస్టమర్ మేళా నిర్వహించారు. ఈ మేళా కు కస్టమర్లను నుంచి భారీ స్పందన లభించింది.ఈ వెంచర్ ప్రారంభోత్సవానికి నగర ప్రముఖులు హాజరయ్యారు. బుద్దాల డవలపెర్స్ చైర్మన్ వెంకన్న,ఎం.డీ అమ్మిరాజు, ఏజీఎం ప్రకాష్ కార్యక్రమానికి వచ్చిన అతిథులను ఆహ్వానించారు. యాజమాన్యం మాట్లాడుతూ దశమి పండుగ ఆఫర్ సంధర్భంగా ఈ వెంచర్ ప్రారంభోత్సవ ఆఫర్ గా మంచి తక్కువ ధరకు ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోబోతున్నారు, 20 ఎకరాలలో డూప్లెక్స్ హౌసెస్, ఇండిపెండెంట్ హౌసెస్ మా ప్రత్యేకత,
మంచి వాతావరణంతో,రుడా
అనుమతులతో,80 శాతం బ్యాంక్ లోన్ ,అలాగే 5గ్రాముల బంగారు కోయిన్,స్క్రాచ్ కార్డ్ ను యాజమాన్యం ప్రకటించింది.పంతం చారిటబుల్ ట్రస్ట్ అధినేత పంతం కొండలరావు,పలువురు ప్రముఖులు హాజరయి యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమ మద్యం అమ్మకం దారుల్లో దడ



**కుక్కునూరు,పెన్ పవర్,అక్టోబర్ 21:**గతంలో మద్యం అమ్మినం,సారా అమ్మినం,అమ్మిన వారు అదే తరహాలో మళ్ళీ ఇప్పుడు అమ్ముతాం అంటే కుదరదు.అక్రమ మద్యం అమ్మకం దారులకు దడ పుట్టిస్తున్నాడు ఈ పోలీస్ ఆఫీసర్.మొత్తానికి అక్రమ మద్యం కట్టడి చేయటంలో తనదైన ముద్రవేస్తున్న కుక్కునూరు సిఐ రమేష్ బాబు పట్ల ప్రజలు,నాయకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎటు నుంచి ఏ రూపాన ఏ తిగలాగి పట్టుకుంటాడో ఎవరికి చిక్కని సమస్య.కొత్త మద్యం పాలసీ వచ్చే లోపు తెలంగాణ అక్రమ మద్యం రవాణా కు చెక్ పెట్టారు.ఇక పెట్టాల్సింది నాటు సారా ఒక్కటే ఉంది.స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు,సిబ్బంది తో కలసి వెలేరు గ్రామంలో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో నాటు సారా సరఫరా చేస్తున్న నున్నవత్ సురేష్ నుంచి పది లీటర్ల నాటు సారా ను స్వాధీన పర్చుకున్నారు.వెంటనే అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపామని సిఐ రమేష్ బాబు తెలిపారు. కుక్కునూరు మండల పరిధిలో నాటు సారా తయారు చేయు బాబు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అవసరం

-కడియపులంకలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల





**కడియం, పెన్ పవర్, అక్టోబర్ 21 :**కడియం మండలంలోని కడియపులంక గ్రామానికి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయబడింది. దాతల సహాయంతో స్థల సేకరణ మరియు శంఖు స్థాపన కూడా జరిగింది కానీ బిల్డింగ్ లేని కారణంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కి మాత్రమే వైద్యులు పరిమితమయ్యారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అవసరం అని గుర్తించిన స్థానిక నాయకుల సలహా మేరకు
కడియపులంక పరిధిలోని టూరిజం బిల్డింగ్లో తాత్కాలికంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో కడియం ఎం.పి.పి వెలుగుబంటి ప్రసాద్, వైస్ ఎం.పి.పి పంతం గణపతి, సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ,స్థానిక నాయకులుగట్టి నర్సయ్య,గట్టి సుబ్బారావు, మార్గాని సత్యనారాయణ, బోడపాటి రాజేశ్వరి,వారా రాము,ఆకుల శ్రీధర్, తదితర నాయకులు,కడియం ఎం.పి.డి.ఓ రమేష్, వైద్యాధికారులు ఎన్.జెస్సీ సుప్రియ,ఎం.మణిజ్యోష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ నాటు సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 21:** మండలంలో రాజవరం గ్రామ శివారులో అక్రమ నాటు సారా అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో రాజవరం గ్రామ శివారులో తనిఖీ నిర్వహించగా కోట రామకృష్ణ అనే వ్యక్తి వద్ద ఐదు లీటర్ల నాటు సారా కలిగి ఉంది. అతను వద్దనుండి ఐదు లీటర్ నాటసార స్వాధీన పరుచుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టు కు తరలించినట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

# పశు మాంసం స్వాధీనం

- ఆటో సీజ్
- ముగ్గురిపై కేసు నమోదు




**,గొల్లప్రోలు అక్టోబర్ 21 పెన్ పవర్ :** గోవులను వధించి పశు మాంసాన్ని తరలిస్తున్న ఆటోను ఆదివారం గొల్లప్రోలు పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు.
స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల పరిశీలిస్తే... కొంతమంది వ్యక్తులు ఆటోలో పశు మాంసాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు నిఘా పెట్టిన పోలీసులు మండల పరిధి కొత్త వజ్ర కూటం గ్రామ సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆటో పై దాడి చేశారు. వాహనాన్ని తనిఖీ చేయగా 2 వందల కేజీలకు పైగా పశు మాంసం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆటోను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గో మాంసాన్ని రవాణా చేస్తున్న చెందుర్తి గ్రామానికి చెందిన కట్టమూరు ప్రసన్నకుమార్ (జగన్), దొండపాటి అప్పారావు,కాకాడ ఉదయ్ కుమార్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఆటోలో ఉన్న మాంసాన్ని ధ్వంసం చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.గడచిన కొంతకాలంగా పిఠాపురం పట్టణానికి చెందిన డాన్ ఆధ్వర్యంలో చందుర్తి పరిసర ప్రాంతాల్లో గోవధ జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

# గోదావరి వరద భారీగా తగ్గడంతో రూట్ క్లియర్





**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్21:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే మార్గం క్లియర్ అయింది.గోదావరి వరద నీటిలో ఉండిపోయిన రోడ్లు పై దర్జాగా ప్రయాణించవచ్చు.వరద నీరు తగ్గడంతో రోడ్లు బయటపడ్డాయి.అమ్మవారి దర్శనానికి వెళ్లే భక్తులు నిరభ్యంతరంగా ఈ మార్గంలో ప్రయాణించవచ్చు.దేవీపట్నం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో ఇప్పుడు యధావిధిగా ప్రయాణాలు సాగించవచ్చు.గత మూడు నెలలు కాలంగా అమ్మవారి ఆలయం గోదావరి వరద నీటిలో ఉండిపోయింది.ఇటువైపు పొలాలు,రోడ్లు వరద నీటిలో ఉండిపోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.గంగంపాలెం గ్రామం నుంచి దండంగి మీదుగా రావిలంక,పోచమ్మ గండి వరకు గోదావరి వరద నీటితో నిండిపోయింది.అమ్మవారి ఆలయం వరద నీటిలో చిక్కుకుపోవడంతో భక్తులకు దర్శనాలు నిలిపివేశారు.ప్రస్తుతం గోదావరి వరద నీటిమట్టం భారీగా తగ్గింది.భద్రాచలం ఎగువ ప్రాంతాల నుంచి నీరు రాకపోవడంతో ఇక్కడ క్రమేపీ నీటిమట్టం తగ్గిపోయింది.దండంగి,రావిలంక ప్రధాన రహదారి పైన ఇప్పుడు నీరు లేదు.దండంగి చప్ట వద్ద నీరు పూర్తిగా తగ్గిపోవడంతో వాహనాలు యధావిధిగా ప్రయాణిస్తున్నాయి.ప్రధాన రోడ్డుపై అక్కడక్కడ వరద నీటికి కొట్టుకొచ్చిన కర్రలు మాత్రం కనిపిస్తున్నాయి.ఎటువంటి వాహనమైన ఈ రోడ్డుపై ధీమాగా వెళ్ళవచ్చు.దండంగి నుండి గండి పోచమ్మ తల్లి ఆలయం వరకు వాహనాలు ఇబ్బందులు పడకుండా ప్రయాణించవచ్చు.అమ్మవారి దర్శనానికి వెళ్లే భక్తులు ఇక నుంచి ఈ మార్గాన్ని ఉపయోగించుకోవచ్చని స్థానికులు తెలిపారు.కొన్నిచోట్ల ప్రధాన రోడ్డుకిరువైపుల తుప్పలు భారీగా పెరిగిపోయి మూసుకుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తుప్పలు తొలగించే కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంది.

# పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు

- అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 21 :**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఫిర్యాదులను పరిశీలించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

# కనువిందు చేస్తున్న నిమజ్జనం చేసిన గణపతి విగ్రహాలు.





**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్21:** నిమజ్జనం చేసిన గణపతి విగ్రహాలు బయటపడ్డాయి.వరద నీరు తగ్గడంతో పొలాల్లో నిమజ్జనం చేసిన విగ్రహాలు బయటికి కనిపిస్తున్నాయి.ప్రజలు ఎంతో ఆసక్తిగా వీటిని తిలకిస్తున్నారు.దేవీపట్నం మండలంలో గణపతి ఉత్సవాలు అత్యంత వైభవంగా ఈ సంవత్సరం నిర్వహించారు.ఉత్సవాల అనంతరం ఈ విగ్రహాలను నిమజ్జనం చేస్తారు.నీటి వనరులు ఉన్నచోట వీటిని వదిలేస్తారు.ఇదేవిధంగా దండంగి,గంగంపాలెం గ్రామాల సమీపంలో గణపతి విగ్రహాలను అప్పట్లో నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జనం జరిగే సమయానికి ఈ గ్రామాల పొలాల్లో భారీగా గోదావరి వరద నీరు ఉంది.దండంగి కాలువలో,పొలాల్లో,రోడ్లపై భారీగా వరద నీరు ఉండేది.ఇక తప్పనిసరి పరిస్థితుల్లో చాలామంది గంగంపాలెం గ్రామ సమీపంలో భారీగా ఉన్న వరద నీటిలో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు.ఇప్పుడు గోదావరి వరద భారీగా తగ్గడం వల్ల ఈ విగ్రహాలన్నీ బయటకు కనిపిస్తున్నాయి.గంగంపాలెం గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపై, పొలాల్లో ఈ విగ్రహాలు దర్శనమిస్తున్నాయి.చాలా వరకు విగ్రహాలు పాడవలేదు.ఇటువైపు ప్రయాణించే వారందరూ ఎంతో ఆసక్తిగా వీటిని తిలకిస్తున్నారు.విగ్రహాలతో సెల్ఫీలు తీసుకుంటున్నారు.ఎవరైనా గండి పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే మార్గ మధ్యలో వీటిని తిలకించవచ్చు.అన్ని రకాల సైజుల్లో విగ్రహాలు ఇక్కడ కనువిందు చేస్తున్నాయి.

# 42 బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 21 :** పోలీస్ అమరవీల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక లాలా చెరువులో 42వ బెటాలియన్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఘనంగా జరిపారు. కమాండెంట్ ధర్మ ప్రకాష్ అమరవీరుల స్థూపానికి పూలదండతో నివాళులు అర్పించారు. 21 అక్టోబర్ 1959 లో లడక్ లో జరిగిన సంఘటన గురించి దానికి గుర్తుగా ఈ సంస్మరణ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. 1 సెప్టెంబరు 2023 నుండి 2024 ఆగస్టు 31 వరకు పోలీస్ విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసి రత్నమ్మ, ఏసి సంతోష్ కుమార్ సింగ్ మరియు 78 మంది సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

# చంటియ్య మృతి నర్సరీ రంగానికి తీరని లోటు..

- పుల్లా కుటుంబానికి బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ప్రగాఢ సంతాపం



**కడియం, పెన్ పవర్, అక్టోబర్ 21 :**
కడియపులంక గ్రామంలో ఇటీవల మృతిచెందిన శ్రీ సత్యదేవ నర్సరీ అధినేత మరియు సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా సత్యనారాయణ (చంటి) కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పరామర్శించారు.కీర్తిశేషులు పుల్లా సత్య నారాయణ (చంటి) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ కడియం ప్రాంతంలో నర్సరీ రంగ అభివృద్ధికి పుల్లా సత్యనారాయణ ఎన్నో సేవలు అందించారని అయిన మృతి నర్సరీ రంగానికి తీరనిలోటు అన్నారు. దివంగత చంటితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.పుల్లా సోదరులకు మరియు
వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీధర్, నాగులపల్లి వీరబాబు, బొరుసు సుబ్రమణ్యం, కోటికలపూడి వెంకటేశ్వరావు, గుత్తుల హరి ప్రసాద్, జనకిరామయ్య, గుర్రాల రామ్మోహన్ , కుప్పాల దుర్గారావు, పాటంశెట్టి రాజేష్, చెక్కపల్లి గోవిందు, నర్సరీ రైతులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మధురపూడి గ్రామంలో ఘనంగా పల్లె పండుగ





- ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, అక్టోబర్ 21 :** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధులుతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కోరుకొండ మండలం గాడాల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.
కోరుకొండ మండలం బుచ్చంపేట,దోసకాయల పల్లి లో ముందుగా గ్రామంలో గల బాబు జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది..
కోరుకొండ మండలం జగన్నాధపురం, దోసకాయల పల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని గ్రామ ప్రజలు హారతులతో స్వాగతిస్తూ బ్రహ్మరధం పట్టి భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు, నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులతో పాటు ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




**మండపేట. పెన్ పవర్. అక్టోబర్ 21:**పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని మండలంలోని ఇప్పనపాడు పోలీస్ స్టేషన్లో ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా అక్టోబర్ 21న జరిగే పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం రూరల్ స్టేషన్ ఆవరణలో జరిపారు. రూరల్ సీఐ పీ దొరరాజు ఆధ్వర్యంలో ఎస్సై డి సురేష్ బాబు స్టేషన్ వద్ద అమరులైన పోలీసుల ఫ్లెక్సీని ఏర్పాటు చేసి వారికి ఘన నివాళులు అర్పించారు. మీ త్యాగాలు మరువలేనివని, విధినిర్వహణలో మీరు చూపిన తెగువ, ధైర్య సాహసాలు స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయంటూ అమరులను స్మరించుకున్నారు. అనంతరం తాపేశ్వరం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్టేషన్ నుంచి తాపేశ్వరం వరకూ భారీ ప్రదర్శనగా వెళ్లారు. కార్యక్రమంలో రూరల్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో పివి టీజీ ల కోసం 1105 గృహాలు మంజూరు



**వై రామవరం,పెన్ పవర్, అక్టోబర్ 21 :** మండలంలో పివిటిజి ల కోసం 1105 గృహాలు మంజూరు అయ్యాయని హౌసింగ్ ఏఇఇ బి.సత్యనారాయణ తెలిపారు.
మండలంలో బొడ్డగండి పంచాయతీలో 118, చామ గడ్డ పంచాయతీలో 138, చవిటి దిబ్బల పంచాయతీలో 131, చింతలపూడి పంచాయతీలో 65, దాలిపాడు పంచాయతీలో 109, ధారగడ్డ పంచాయితీలో 32, దేవరమడుగుల పంచాయతీలో 75, గుర్తేడు పంచాయతీలో 28, కే ఎర్రగొండ పంచాయతీలో 76, కాని వాడ పంచాయతీలో 26, కోట పంచాయతీలో 25, పి ఎర్రగొండ పంచాయతీలో 62, పనసల పాలెం పంచాయతీలో 44, పాతకోట పంచాయతీలో 63, వై రామవరం పంచాయతీలో 47, యార్లగడ్డ పంచాయితీలో 35, ఎర్రం రెడ్డిపాలెం పంచాయతీలో 31 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు.ఒక్కొక్క గృహానికి2.39 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. గృహ నిర్మాణాల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

# అల్లరి మూకల ఆట కట్



- 6 స్పెషల్ పార్టీలు మరియు ఒక మహిళా రక్షక్ టీం తో రాత్రివేళలు పటిష్టమైన గస్తీ
- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 21:**
రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో 6 స్పెషల్ పార్టీలు మరియు ఒక మహిళా రక్షక్ టీం తో రాత్రివేళ పెట్రోలింగ్ మరింత పటిష్టం చేస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ5 మాట్లాడుతూ రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో అసాంఘిక శక్తులను, కార్యకలాపాలను అణచివేసేందుకు గాను ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఈ స్పెషల్ టీంల ద్వారా అట్టివారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 21:** జగ్గంపేట శివారు రామవరం వెళ్లే జాతీయ రహదారి పై వెలసి యున్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి ఆలయం వద్ద హెూమాలు నిర్వహించి సోమవారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పలివెల శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహెూత్సవలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబరు21:**కొత్తపేట మండలం పలివెల గ్రామం కోట మెరకలో శ్రీ వరసిద్ధి వినాయక స్థిర ప్రతిష్ఠా పూర్వక శ్రీ ఆంజనేయ స్వామివారి నూతన ఆలయ పునఃప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సదే లక్ష్మి శ్రీనివాస్, నల్ల రమణ, మోకా రామోనరావు, కరెడ్ల మురళి, గోలకోటి శ్రీనివాస్,మోకా సత్తిబాబు ,గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రాలు



**మండపేట.పెన్ పవర్.అక్టోబర్ 21** :మండపేట పట్టణ పరిధిలో ఈ నెల 22 నుండి 25 వరకు ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండపేట మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. ఈ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22,23 తేదీల్లో ఆలమూరు రోడ్ లోని విజ్ఞాన్ విద్య సంస్థల లో కేంద్రం నిర్వహిస్తారు. ఈ నెల 24 న న్యూ కాలని లోని అంగాన్ వాడి కేంద్రంలో, 25 న గాంధీనగర్ 13 వ సచివాలయం లో ఆధార్ కేంద్రం ఏర్పాటుచేశారు.

# పీసా చట్టాన్ని అమలు చేయని అధికారులు



**-గిరిజన ప్రజా ప్రతినిధులు లేకుండా గ్రామసభ**

**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 21.** మండలంలోని కూనవరం పంచాయితీలో మద్యం షాపు ఎక్కడ పెట్టాలి అనే దానిపై గ్రామ పంచాయితీలో గ్రామసభలో తీర్మానం చేశారు.ఈ గ్రామ సభకు దండోరా వేయకుండా గిరిజన ప్రజా ప్రతినిధులైన ఎంపీపీ,జడ్పిటిసి,వార్డ్ నెంబర్లకు సమాచారం ఇవ్వకుండా,పీసా చట్టం సభ్యులు లేకుండా, రెవిన్యూ,ఆప్కారి లేకుండా గ్రామసభను నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘం నాయకులు కుంజా అనిల్ అన్నారు.జనసేన పార్టీ స్థానిక ఎంపీటీసీ బండారు సాంబశివరావు గ్రామసభను తిరస్కరించారు.పీసా చట్ట ప్రకారం గ్రామ సభ నిర్వహించడం జరిగిందని నివేదికను రూపొందించి కలెక్టర్ ను తప్పుదోవ పట్టించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.షెడ్యూల్ 5 పీసా చట్టం తమకు రాజ్యాంగం కల్పించిన హక్కుని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో మద్యం షాపు పెడుతున్నట్లు ప్రకటించి తీర్మానం కాఫీలో కూనవరంలో మద్యం షాప్ పెడుతున్నట్లు రాశారని ఇది గిరిజనులు మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో టేకులబోరు ఊరు చివర ఉన్న మద్యం షాపుపై రాద్ధాంతం చేసి తద్వారా ప్రయోజనం పొందాలని చూస్తున్న వారిపై విచారణ చేసి గ్రామసభ గిరిజన ప్రజల సమక్షంలో నిర్వహించేలా చూడాలని కుంజ అనిల్ డిమాండ్ చేశారు.



# ఉచిత బస్సు హామీని వెంటనే అమలు చేయాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 21 :**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ, జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం సంయుక్తంగా డిమాండ్ చేసింది. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు
సోమవారం స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇంటింటికి డప్పు కొట్టి సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని నమ్మబలికి తీరా అందులో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్ మోసమని ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి పథకం కింద ప్రతి మహిళకు రూ 1500, బడికెళ్ళే ప్రతి పిల్లలకు ప్రతి విద్యార్థికి రూ 15 వేలు, నిరుద్యోగ యువతకు నెలకు 3000 వేలు ఇస్తామని సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను ఏం చేశారని ప్రశ్నించారు.
ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ ఎప్పుడు అమలవుతుందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి నియోజకవర్గం నుంచి వెయ్యి పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుడతామని వెల్లడించారు.
సూపర్ సిక్స్ దేవుడెరుగు, కనీసం సింగిల్ రన్ కూడా ఈ ప్రభుత్వం చేయలేక పోతోందని ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఆందోళన కారులు పల్లె వెలుగు బస్సులను కొంత సేపు ఆపు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ అరుణకుమారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోత శారద, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలే పల్లి మురళీధర్, డాక్టర్ వడయార్, పట్నాల శ్రీనివాస్, డాక్టర్ వై. శ్రీనివాస్, బిల్డర్ చిన్న, చింతాడ వెంకటేశ్వరరావు, బత్తిన చంద్రరావు, వై.సత్యనారాయణ, జాలా నటరాజు, సాకా పుల్లా రావు, ముప్పిడి శ్రీను, కొండా శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను తుంగలోకి తొక్కిన బ్రాందీ షాపుల యాజమాన్యం

ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 21:**నూతన మధ్యం షాపులు విధానంలో ప్రజలకు ఇక్కట్లు కలిగించే లా ఉన్నాయని చెప్పవచ్చు. ర్యాలి గ్రామం నుండి అంకంపాలెం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కనే బ్రాందీ షాపు ఏర్పాటు చేయడంతో అటువైపు నుండి ప్రయాణించే ప్రజలుకు , పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కు ఇక్కట్లు తప్పడం లేదు. నూతన మద్యం పాలసీ ఏర్పాటు అయిన తర్వాత నిబంధనలతో కూడిన షాపులు నిర్వహించుకోవాలని చెప్పిన ప్రభుత్వం మాటలను పెడచెవిని పెట్టి వారికి నచ్చిన విధంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల అంకంపాలెం నుండి ప్రయాణించే ప్రజలకు ర్యాలి గ్రామ ప్రజలకు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని ,రోడ్డు పక్కనే ఉండడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగి ప్రమాదం ఉందని అలాగే గతంలో రోడ్డుమీద ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతాయని వాపోతున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుకు 200 మీటర్ల దూరంలో బ్రాందీ షాపులు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వాల ఆదేశాలు ఇచ్చిన వాటిని పట్టించుకోలేని పరిస్థితిలో బ్రాందీ షాపుల యాజమాన్యం వ్యవహరిస్తుందని దీనిపై తక్షణమే కొత్తపేట ఎక్సైజ్ శాఖ గ్రామ పంచాయితీ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏఎస్ డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 21.** మండలంలోని వరద ముంపుకు గురైన శబరి కొత్తగూడెం గ్రామంలోని ప్రజలకు ఏఎస్ డిఎస్ ఆధ్వర్యంలో ఎస్ ఐ లతా శ్రీ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.సుమారు 150 కుటుంబాలకు 1200 రూ విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఎస్ఐ లతా శ్రీ మాట్లాడుతూ వరద బాధితుల బాధలను గుర్తించి వారికి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ గాంధీ బాబు దాతృత్వానికి ఇది నిదర్శనమని ఆమె అన్నారు.ఈ పంపిణీ లో ఏఎస్ డిఎస్ డైరక్టర్ గాంధీ బాబు,సర్పంచ్ భద్రమ్మ, వికలాంగుల కో ఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

# అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత కాలంలో సమస్యలను పరిష్కరించాలి: కలెక్టర్ నాగరాణి




**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -21:**అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని కలెక్టర్ సిహెచ్. నాగరాణి అధికారులకు ఆదేశించారు.భీమవరం కలెక్టరేట్లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) హాల్లో కలెక్టర్ నాగరాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరపాలన్నారు.పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. వేరొక కార్యాలయానికి సంబంధించిన ఫిర్యాదు అందితే కాలయాపన లేకుండా వెంటనే సంబంధిత కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. వివిధ శాఖలు సర్వీస్ డెలివరీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 179 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ జె. ఉదయ భాస్కరరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పి డి డా. కె.సి హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో సత్తిబాబుకు సన్మానం



**కాజులూరు,పెన్ పవర్, అక్టోబర్ 21:** మండల పరిధిలోని పెనుమల్ల వీఆర్వో గా ఇప్పటివరకు సేవలు అందించిన పైడిమల్ల సత్తిబాబును తనుమల్ల సర్పంచ్ పోతుల భవాని, కూటమి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతుల భవాని మాట్లాడుతూ పెనుమల్ల తనుమల్ల గ్రామాలకు సత్తిబాబు చేసిన సేవలు మరువలేనివని ఆమెకొని యాడారు. ఆయన బదిలీపై రామచంద్రపురం మండలం నరసరావుపేటకు వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బోలా సురేష్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు కండవల్లి శ్రీనివాసరావు, దార్ల బాబి, ఏడిద భాను ప్రకాష్, కే రామకృష్ణ, పోతుల భీమరాజు, లంక అప్పన్న, లంక రాజు తదితరులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరులకు జోహార్లు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 21 :**శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేవని జీలుగుమిల్లి ఎస్ఐ పి నవీన్ కుమార్ అన్నారు . సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పి నవీన్ కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ యువత భారతదేశం కోసం ఎందరో పోలీస్ వీరులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. వారి త్యాగాన్ని అందరూ స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కొనియాడారు. అమరవీరులకు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం



**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 21:** మండలంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు ఎంపీడీవో జే రాంబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పీఎం సర్వేలో భాగంగా ఇంటి పై కప్పు పై సోలార్ నిర్మాణం, మండలంలో అమలవుతున్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. శానిటేషన్, తాగునీరు సౌకర్యాలపై సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శర్మ,హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ మండల కమిటీ నియామకం

అధ్యక్షుడిగా డి.క్షేమమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కే నాగరాజు




**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -21:**యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో సోమవారం పోడూరు మండల కమిటీ నియామకం నిర్వహించారు. అధ్యక్షుడిగా దాసరి క్షేమమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కేత నాగరాజు, గౌరవ అధ్యక్షుడిగా బి శేషగిరిరావు, సహ అధ్యక్షురాలుగా కె మంజుల, కె. పెద్దిరాజు, కోశాధికారిగా సిహెచ్ త్రినాధ్, కార్యదర్శులుగా డి.వి.వి.ప్రసాద్, ఎం. సత్యవాణి,, ఎంవి.శ్రీనివాస్, కె. శ్రీనివాసరావు, వై.వి కృష్ణమూర్తి, సిహెచ్. సత్యనారాయణ, డి, శ్రీనివాసరావు, కె. కృష్ణ భగవాన్, ఎంపి.రావు, కే.నాగేశ్వరరావు, డి. ఏసుబాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోశాధికారి మరియు పిడిఎఫ్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి బి.గోపిమూర్తి, జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కెవి రామభద్రం,,జిల్లా సహాధ్యక్షులు కే. రాజశేఖర్,జిల్లా కార్యదర్శిలు ,వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి పి క్రాంతికుమార్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వి రాజశేఖర్ వ్యవహరించారు.

# ఏలూరు కలెక్టర్ సే ప్రశంస పత్రం అందుకున్న జీలుగుమిల్లి సిఐ



**జీలుగుమిల్లి, పెన్ పవర్ అక్టోబర్ 21:**ఉత్తమ సేవలకు గాను ప్రశంస పత్రాన్ని అందుకున్న జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు కు జీలుగుమిల్లి ఎస్ఐ పి నవీన్ కుమార్ మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఏలూరులోని పోలీసు ప్రధాన కార్యాలయం పోలీస్ పేరెడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ సేవలకు గాను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి తో ప్రశంసపత్రం అందుకున్నారు. వారు మరెన్నో ప్రశంసాపత్రాలు అందుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగం అజరామరం




- డిఎస్పీ దంతులూరి శ్రీహరిరాజు
- ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 21 :** పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పెద్దాపురం డిఎస్పీ దంతులూరి శ్రీహరిరాజు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పట్టణ పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధులగుండా విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించి అమరులైన పోలీసు వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్పీ శ్రీహరిరాజు మాట్లాడుతూ శాంతి భద్రతలు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సంఘ విద్రోహశక్తుల కార్యకలాపాలు అరికట్టడంలో పోలీసులు పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులంతా మెలుకువ ఉండి శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాపలా కాస్తుంటారని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగాలకు సానుభూతి, గౌరవం చూపించడం మన అందరి బాధ్యతని తెలిపారు. అమర వీరుల స్ఫూర్తితో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరరహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి. మౌనిక, పోలీసులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లారీ ప్రమాద ఘటనలో నిందితులకు జైలు శిక్ష

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 21:** కాకినాడ జిల్లా గండేపల్లి జాతీయ రహదారిపై 2015వ సంవత్సరంలో జరిగిన లారీ ప్రమాద ఘటనలో నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి డాక్టర్ దీపా దైవకృప సోమవారం తీర్పు వెలువరించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాగం కామేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం 2015వ సంవత్సరం సెప్టెంబరు నెల 14వ తేదీన గండేపల్లి జాతీయ రహదారిపై సిమెంట్ బూడిద లారీ బోల్తా పడిన దుర్ఘటనలో 16 మంది మృతి చెందగా, మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై అప్పటి గండేపల్లి ఎస్ఐ ఎన్. రజనీకుమార్ కేసు నమోదు చేశారు. దీనిపై వాదోపవాదాలు జరిగి 77 మంది సాక్షులను విచారించిన అనంతరం తీర్పు వెలువరించారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి లారీ డ్రైవర్ జోగా శ్రీనుకు 10 సంవత్సరాలు జైలుశిక్షతో పాటు రూ. 10 వేలు జరిమానా, అలాగే క్లీనర్ బుట్ట లోవరాజుకు ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

- పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 21 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పరిష్కరించాలని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కార మార్గాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వ హిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి గడువు లోపు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అర్జీలు ఒకే అంశంపై పదేపదే పునరావృతం కాకుండా కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి.మాధవరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాందీ షాపు తొలగించాలి

కలెక్టరేట్ గ్రీవెన్స్ లో ప్రజా సంఘాల వినతి



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 21 :** కాకినాడ 37వ డివిజన్ కచేరి పేట లో గల యుటిఎఫ్ టీచర్స్ రూమ్ ప్రక్కన భారీగా ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును తొలగించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నగర అధ్యక్షురాలు జి భూలక్ష్మి మాట్లాడుతూ కచేరిపేట నుండి అనేకమంది మహిళలు వివిధ ప్రాంతాలకు ఇండ్లలో పనిచేసుకోవడానికి వెళుతుంటామని, అక్కడ బ్రాందీ షాపు వల్ల మద్యం సేవించిన వారితో చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తాగిన వారు వాహనాలు రోడ్డుకి అడ్డంగా పెట్టి, మహిళలకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారని తెలిపారు. తక్షణమే బ్రాందీ షాపు ఆ ప్రాంతం నుండి తొలగించాలని కోరుతున్నామన్నారు.

సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ గతంలో ఎక్సైజ్ అధికారులు నూతన పాలసీ వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో బ్రాందీ షాపు లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన సంగతిని జాయింట్ కలెక్టర్ కు గుర్తు చేశారు. యుటిఎఫ్ హోమ్ లో వివిధ ప్రజాసంఘాల సభలు, సమావేశాలు, సదస్సులు నిరంతరం జరుగుతూ ఉంటాయని బ్రాందీ షాపు వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మహిళా ఉపాధ్యాయులు వాహనం యూటీఎఫ్ లో ఉంచుకొని బస్సులో ఇతర ప్రాంతాలకు వెళుతూ మరల వస్తూ ఉంటారని ఈ బ్రాందీ షాప్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మద్యం సేవించిన వారు యుటిఎఫ్ గేటు ముందు మూత్ర విసర్జన చేయడం, దుర్భాషలాడడం, వాచ్ మెన్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి బ్రాందీ షాప్ ను తొలగించాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో ఎక్సైజ్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం- పిల్లి దంపతులు



**కాకినాడ రూరల్, పెన్ పవర్ అక్టోబర్ 21:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలసపాకల లోని తమ నివాసం వద్ద కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ కి బడ్జెట్ పెట్టకపోయినా తమ అభ్యర్ధన మేరకు ప్రత్యేక దృష్టిసారించి నియోజక వర్గానికి చెందిన ముగ్గురుకి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారిని చంద్రబాబు ఆదుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కరప మండలానికి చెందిన కొప్పి శెట్టి సూర్య ప్రకాష్ కి రూ. 3లక్షల 803లు, పాలిక వెంకటేష్ కి రూ.20,000లు, రూరల్ మండలం రమణయ్య పేటకి చెందిన కవతవరపు మంగాతాయారు కి రూ. 40,000 లు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు అవ్వడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందేముందుగా ఎల్ ఓ సి ద్వారా సీఎం కార్యాలయం నుండి అనుమతి తెచ్చుకుంటే పూర్తి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని దానిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య శ్రీ వర్తించని రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్ధిక సాయం అందించడం హర్షనియమని, నియోజక వర్గంలోని బాధితులను ఆదుకోవడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కాకినాడ. పెన్ పవర్ అక్టోబర్ 21 :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 56 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు.

ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎంవిజె భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరం పరిష్కరించాలి


- అదనపు కమిషనర్ సుధాకర్
- డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమ నిర్వహణ






**కాకినాడ. పెన్ పవర్ అక్టోబర్ 21 :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 16 మంది ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ సుధాకర్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డ్రెయిన్లు ఆక్రమించి నిర్మాణాలు, ప్రైవేటు స్థలాల్లో ఆక్రమణలు, శానిటేషన్ మెరుగుపరచాలని.. ఇలా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 38 వరకు అర్జీలు అందాయి. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఏసీపీ నాగశాస్త్రులు, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఏడీహెచ్ సిరిల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు 438 అర్జీలు



**కాకినాడ. పెన్ పవర్ అక్టోబర్ 21 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో(పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావనా, డీఆర్వో డా.డి.తిప్పేనాయక్‌బీ జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావుబీ హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్ లతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-438 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు అందిన వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి-సిఐ పెద్దిరాజు




**కాకినాడ. పెన్ పవర్ అక్టోబర్ 21 :** ఆధునిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత సమాజంలో మోసాలు కూడా అధికమవుతున్నందున అప్రమత్తంగా ఉండాలని సర్పవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. పెద్దిరాజు పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో జరిగిన అవగాహన సదస్సు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సెల్ ఫోన్లలో అవతలి వ్యక్తి ఎవరో తెలియకుండా మాట్లాడటం తరువాత మోసాలకు గురి కావడం జరుగుతుందని అన్నారు. బ్యాంకు ఓటీడీలు, ఆన్లైన్ ఆర్థిక మోసాలు, జూదం, బెట్టింగ్ ,ఆన్లైన్ రుణాలు తదితర మోసాలు జరుగుతున్నందున ఎవరైనా ఫోన్ చేసి ఓటీటి చెప్పమని అడిగినా చెప్పరాదని అన్నారు. దొంగతనాలు కూడా అధికంగా జరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. నాలుగైదు రోజులకు మించి ఏదైనా ఊరు వెళితే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా చదువుకున్న పలువురు యువకులు దురలవాట్లకు లోనయ్యి వాహనాలను దొంగిలించడం, మహిళల మెడలో బంగారు వస్తువులను దొంగిలించడం చేస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మైనర్లకు కార్లు, బైకులు వంటి వాహనాలు ఇవ్వరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే ఏదైనా ప్రమాదం ఆ నష్టపరిహారాన్ని వాహన యజమానులు ఇవ్వాల్సి ఉంటుందని పెద్దిరాజు తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాకర్స్ పాల్గొన్నారు.


# ఆలయ అభివృద్ధికి విరాళం



**కాకినాడ. పెన్ పవర్ ఆక్టోబర్ 21 :** కాకినాడ సర్పవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధికోసం గ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సి. హెచ్ అనిల్ కుమార్ తమ ప్రతినిధుల ద్వారా సోమవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి (గ్రేడ్ -1) మాచిరాజు లక్ష్మి నారాయణకు 4,50.000 రూపాయల చెక్ అందజేశారు. ఆలయ అర్చకులు కంపెనీ ప్రతినిధులకు ఆలయ మర్యాదలతో స్వామి వారి దర్శనం చేయించి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భావనారాయణ స్వామి చరిత్ర విశిష్టతను వివరించారు.

భావనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు కోసం విరాళం అందించిన ఏం ఇండియా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కు కృతజ్ఞతలను ఆలయ ఈవో లక్ష్మీనారాయణ తెలియ చేసారు. కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మార్గాని వారి వివాహ వేడుకలలో మంత్రి దుర్గేష్



**కడియం, పెన్ పవర్, అక్టోబర్ 21:**

కడియం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కడియపులంక గ్రామానికి చెందిన మార్గాని అమ్మాణి ఏడుకొండలు మనవడు అనిల్ కుమార్ వివాహ వేడుకలకు రాష్ట్ర పర్యాటక, సాంకేతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ విచ్చేశారు. కడియపులంక అపర్ణా సమేత అనంతేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన వివాహ వేడుకలలో మంత్రి దుర్గేష్ పాల్గొని వధూవరులను ఆశ్వీదరించారు. ఆయనతో పాటు ఈ వేడుకలలో ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, వైస్ ఎంపీపీ పంతం గణపతి, సర్పంచ్ లు అన్నందేవుల చంటి, పాఠంశెట్టి రాంజీ, ముద్రగడ జెమ్మీ, పలు పార్టీల నాయకులు గట్టి నరసయ్య, గట్టి సుబ్బారావు, పల్ల సుబ్రహ్మణ్యం, గిరజాల బాబు, తాడాల చక్రవర్తి, సోడాసాని దుర్గారావు, పుల్లా రామన్న, చెల్లుబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన కాకినాడ అపోలో హాస్పిటల్స్ వైద్య బృందం



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 21 :**అపోలో హాస్పిటల్స్ కాకినాడ లో బ్రెయిన్డెడ్ జరిగి చనిపోయిన వారి అవయవాలు ముగ్గురుకి కాకినాడ లోను, మరో ముగ్గరికి విశాఖ పట్నం అపోలో హాస్పిటల్స్ నందు పేషెంట్స్ కు, లివర్ ను విశాఖపట్నం కేర్ హాస్పిటల్స్ నందుగల రోగికి, అమర్చుటకు గ్రీన్ ఛానల్ ద్వారా విశాఖపట్నం హాస్పిటల్స్ కు చేర్చుటకు సహకరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను అపోలో హాస్పిటల్స్, కాకినాడ సీఈఓ ఐవి రమణ,డిజిఎం జి వి ఆర్ మూర్తి కాకినాడ అపోలో హాస్పిటల్స్ ప్రముఖ అబ్డోమినల్ ఆర్గాన్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ డా. జి వి రావు , కిడ్నీ స్పెషలిస్ట్ డా. సి హెచ్ అనిల్ కుమార్,ట్రాన్స్ప్లాంట్ మత్తుడాక్టర్ డా. ప్రగాఢ నాగేశ్వరరావు ,యూరాలజిస్ట్ డా. సి హెచ్ కరుణాకర్ రెడ్డిలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొమెంటో పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చి సత్కరించారు.సెప్టెంబర్ నెల చివరలో, అక్టోబర్ మొదటి వారంలో మూడు సార్లు బ్రెయిన్ డెడ్ పేషెంట్స్ అవయవ దానం జరగగా మూడు సార్లు అపోలో హాస్పిటల్స్ ట్రాన్స్ప్లాంట్ డాక్టర్స్ డా. జి వి రావు బృందంచే అవయవాలను ఇక్కడ ఒకరికి కిడ్నీ అమర్చి రెండవ కిడ్నీ,లివర్ ను విశాఖ పట్నం ఆసుపత్రులకు చేర్చుటకు అపోలో హాస్పిటల్ ట్రాన్స్ప్లాంట్ శస్త్ర చికిత్స నిపుణులు డా. జి వి రావు,వైద్య బృందం ఇక్కడ ఒక కిడ్నీ అమర్చి రెండవ కిడ్నీ విశాఖపట్నం అపోలో హాస్పిటల్స్ నందు వేరొకరికి అమర్చుటకు సహకరించాలని సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ని కోరగా మూడు సార్లు ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు విశాఖపట్నం చేర్చుటకు అంబులెన్సుకు పోలీస్ ఎస్కార్ట్ వెహికల్ అమర్చి విశాఖపట్నం ఆసుపత్రులకు చేర్చుటకు సహకరించిన సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ను ఈ డాక్టర్స్ బృందం, అపోలో సీఈఓ వ్యక్తిగతంగా సత్కరించి అభినందనలు తెలియచేసారు. మూడు సార్లు జరిగిన ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు అమర్చిన పేషెంట్స్ అందరు బాగా కోలుకున్నారని తెలియజేశారు. ఈ అవయవదానం చేసిన వారి కళ్ళు (కార్నియా) కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు కు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అపోలో హాస్పిటల్స్ కాకినాడ ట్రాన్స్ప్లాంట్ డాక్టర్స్ బృందాన్ని అభినందించారు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయాలనీ అపోలో హాస్పిటల్స్ డాక్టర్లును యాజమాన్యాన్ని కోరగా అపోలో యాజమాన్యం అపోలో వైద్యులు పోలీస్ వారికీ వారి కుటుంభం సభ్యులకు ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించుటకు తమ సమ్మతిని తెలిపారు. త్వరలో ఆరోగ్య శిబిరం నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తామని ఎస్ పి ఆఫీస్ స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ డి జి ఎం జి వి ఆర్ మూర్తి యూనిట్ సీఈఓ ఐ వి రమణ పాల్గొన్నారు.

# అత్యధికంగా పోడూరులో 68.2 మీ మీ వర్షపాతం నమోదు



**పోడూరు పెన్ పవర్ అక్టోబర్ 21:**ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు జిల్లాలో పోడూరు మండలంలో అత్యధికంగా 68.2 మీ మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ ఓ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 139.4 మీ.మీ, సరాసరి 7 మీ.మీ వర్షపాతం నమోదయింది. దీంతో మండలంలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రాకపోకలకు మండల ప్రజలు నానా అవస్థలు పడ్డారు.

# పోలీసుల సేవలు మరువలేనివి నాయక్



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 21 :**పోలీసుల సేవలు వెలకట్టలేనివి అని దేవరపల్లి సిఐ నాగేశ్వర్ నాయక్ కొనియాడారు.పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గోపాలపురంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.జాతీయ రహదారిపై చెక్ పోస్ట్ సెంటర్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ నాయక్ మాట్లాడుతూ ఎందరో వీర జవాన్లు తమ విధి నిర్వహణలో భాగంగా ఎందరో అమరులు అయ్యారని గుర్తు చేశారు.సమాజంలో శాంతి పరిరక్షణకు చట్టాలు అమలు చేయడానికి పోలీసులు తమ ప్రాణాలను సైతం పణంగా పెడతారన్నారు.నిత్యం విధి నిర్వహణ పరమ అవధిగా భావిస్తూ ప్రజాసంక్షేమానికి శ్రమిస్తూ ఉంటారన్నారు.ఆ సందర్భంలో జరిగిన కొన్ని ప్రమాదాలలో ఎందరో తమ ప్రాణాలను కోల్పోయే పరిస్థితి అన్నారు.అటువంటి అమరవీరులను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శోభనాద్రిశ్వరావుపోలీస్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చినుకులు పడితే చెరువులే





**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 21 :**వాతావరణంలో మార్పుల కారణంగా ఇటీవల కొద్ది రోజులుగా ప్రతినిత్యం తరచూ వర్షాలు కురుస్తూనే ఉంటున్నాయి.ఒకవైపు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ఉండగా మరోవైపు ఆకాశంలో కొద్దిపాటి మేఘాలు కమ్ముకుంటే చాలు ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఓకే గ్రామంలో ఒక ప్రదేశంలో ఉన్న వర్షం మరొక ప్రదేశంలో లేకపోవడం విశేషం.వర్షం విషయం పక్కన పెడితే మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ వెళ్లే రహదారులు పూర్తిగా పాడైపోయాయి.రహదారి మొత్తం గోతులమయం అయ్యి రాళ్లు పైకి లెగిసి పాతసార్లు సైతం వెళ్లడానికి వీలు లేకుండా తయారయ్యాయి.అడపా తడప కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై ఉన్న గోతులు నీళ్లతో నిండి చెరువులలా దర్శనమిస్తున్నాయి.ఒకవైపు వర్షానికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు పెరిగి రహదారిని మూసేస్తున్నాయి.మరోవైపు గోతుల్లో నీరు చేరి అయ్యి బురద మయమై రాకపోకలకు తీవ్రతరాయం కలిగిస్తున్నాయి.బురదమయం అయినా ఈ రహదారులపై ద్విచక్ర వాహనాలు జారిపోవడంతో వాహనం పైనున్నవారు పలు ప్రమాదాలకు గురవుతున్నారు.మండలంలోని జగన్నాధపురం నుండి సంజీవపురం గిరిజన గ్రామాల మీదుగా గుడ్డిగూడెం వెళ్లే రహదారి మరి అద్వాన్నంగా తయారయింది.గిరిజన గ్రామాల ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి నెలకొంటే మండలం ముఖ్య కేంద్రమైన గోపాలపురం రావడానికి నరకం చూడవలసిందే.గోతుల రహదారిపై ప్రయాణం మృత్యు కూపంగా మారిందని గగ్గోలు పెడుతున్నారు.సంబంధిత అధికారులు ఈ గిరిజన గ్రామాలు వెళ్లే రహదారిపై దృష్టి పెట్టి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపించాలని కోరుతున్నారు.

# జొన్నాడ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 21:** మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద నిర్మాణం చేపట్టిన ఫ్లై ఓవర్ పనులుపై జాతీయ రహదారి అధికారులతో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని,ఈ నిర్మాణానికి ఇరు వైపులా ఉన్న సర్వీస్ రోడ్లో గుంతలు ఏర్పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల ఇక్కట్లు తక్షణం తీర్చాలని ఆదేశించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం జాప్యానికి కారణాలు తెలుసుకున్న ఆయన గుత్తేదారు సంస్థ పట్ల అసహనం వ్యక్తంచేశారు. అవసరమైతే యాజమాన్యంతో నేరుగా మాట్లాడతామని ఇచ్చిన మాట ప్రకారం వచ్చే మార్చి నాటికి పనులు మాత్రం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,హైవే సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మ్రొక్కులు చెల్లించుకున్న బండారు వీరాభిమాని.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 21:**రాష్ట్రంలో ఎన్డిఎ కూటమి అధికారంలోకి వచ్చి కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపడితే ఆలమూరు మండలంలోని జొన్నాడ నుంచి శ్రీశైలం వరకు పాదయాత్రగా వచ్చి మొక్కులు తీర్చుకుంటానని గ్రామానికి చెందిన బండారు వీరాభిమానైన భావన శ్రీనివాస్ ఈనెల 7వ తేదీన పాదయాత్రగా బయలుదేరారు. సుమారు 450 కిలోమీటర్ల మేర 13 రోజులుపాటు సాగిన ఈ పాదయాత్రలో శ్రీనివాస్ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిలో భాగంగా సోమవారం శ్రీశైలం మల్లికార్జున స్వామివారి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మ్రొక్కులు చెల్లించి పాదయాత్రను ముగించారు. అభిమాన నాయకుడి పై ఇంతటి అభిమానాన్ని చూపించిన భావన శీనును టిడిపి యువ నాయకులు బండారు సంజీవ్,సలాది నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు శ్రీనివాస్ తెలుపుతూ అలాగే పాదయాత్రకు సాంఘిభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# పాలమూరులో వీధిలైట్లు సమస్య పరిష్కరించాలి: సిపిఎం

## కార్యదర్శి కె.సత్యనారాయణకి వినతిపత్రం అందజేత



**పెనుమంట్ర,పెన్ పవర్, అక్టోబర్ 21:** మండలంలోని పాలమూరులో వీధిలైట్లు సమస్య పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ వద్ద అధికారులకు సిపిఎం నాయకులు నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పనులు లేక వ్యవసాయ కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటే విధంగా ఉన్నాయని సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, తక్షణం ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సందర్భంలో ప్రజలకు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనులు. కల్పించడం ద్వారా తాత్కాలిక . ఉపసహనం కలుగుతుందని సుబ్బరాజు అన్నారు. డ్రైనేజీ, వీధిలైట్లు, దళితులకు స్మశాన వాటికి వెళ్లే రహదారి, దోమలు నివారణ కు పంచాయతీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి తిరుమలరావు పంపన సూర్యనారాయణ, కేతా పద్మజ, సిపిఎం పెనుమంట్ర మండల కార్యదర్శి కె సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ ర్యాలీ.




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 21:**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆలమూరులో సోమవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్ లో ర్యాలీ చేశారు. ఆలమూరు ఎ ఎస్ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొని ముందుగా అమరులైన పోలీస్ లకు నివాళులర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డు మీద గా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అమరులైన పోలీస్ లకు జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# గుళ్లమెట్టపై గ్రావెల్ తవ్వకాలపై తనిఖీ

## ఒక ఎక్సకవేటర్, జేసీబీ సీజ్ చేసిన అధికారులు





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, అక్టోబరు 21:** గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామం ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీ వెనుక గుళ్ళమెట్టపై ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ గ్రావెల్ తవ్వకాలపై సమాచారం రావడంతో సోమవారం రాజమహేంద్రవరం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, గణులు భూగర్భ శాఖాధికారులు, గండేపల్లి రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితి పరిశీలించి ఎప్పటి నుంచి మట్టి తవ్వుతున్నారో అక్కడున్న వారి వద్ద నుంచి వివరాలు సేకరించారు. సుమారు 440.4 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వినట్లు అధికారులు గుర్తించారు. అయితే అక్రమంగా మట్టి తవ్వడంపై అధికారులు జరిమానా విధించారు. వాస్తవంగా తవ్విన గ్రావెల్ విలువ రూ.73,326, దానికి జరిమానా రూ.2,46,642 విధించగా మొత్తం రూ.3,19,968 చెల్లించాలన్నారు. ఈ సమయంలో అక్కడ తవ్వకానికి సిద్ధంగా ఉన్న ఒక ఎక్సకవేటర్, ఒక జేసీబీ సీజ్ చేశారు. జరిమానా సొమ్ములు చెల్లిస్తే ఎక్సకవేటర్, జేసీబీను విడుదల చేస్తామని చెప్పి వాటిని భద్రత నిమిత్తం గండేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమంగా మట్టితవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## వరి సాగు పై శిక్షణ కార్యక్రమం

**-అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. టి.శ్రీనివాస్**







**పెనుమంట్ర,పెన్ పవర్ ,అక్టోబర్-21:**మండలంలోని మారుటేరు వరి పరిశోధనా స్థానంలో ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాలకు చెందిన ఎంపిక చేయబడిన మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు వరి సాగు పై శిక్షణ కార్యక్రమం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. టి.శ్రీనివాస్ అధ్యక్షత జరిగింది. ముఖ్య అతిథిగా జిపశ్చిమ గోదావరి జిల్లా
వ్యవసాయ అధికారి డా.ఎ.సిద్దికి, జాయింట్ డిరెక్టర్ (ప్లాంట్ ప్రొటెక్షన్ ) హాజరయ్యారు.

ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ మాట్లాడుతూ వరి పంటలో పురుగులు, తెగుళ్ళు మరియు ఎలుకల కారణంగా సుమారుగా 30% దాకా గిగుబడి నష్టం జరిగుతున్నదని, ఈ నష్టాన్ని తగ్గించుకోవడానికి నూతన సాకేతిక పరిజ్ఞానం రైతులు అవలంబించేలా వారిని సమయాత్తం చేయాలని వ్యవసాయ అధికారులను కోరారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సమగ్ర సస్యరక్షణలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఏర్పరుచుకొని, రైతులకు అందించాలని అన్నారు. డా. ఎ. సిద్దిఖి మాట్లాడుతూ విచక్షణా రహితంగా పురుగు మందులు పిచికారీ చేయడం వల్ల కేవలం సాగుఖర్చులు పెరగడమే కాకుండా రైతులకు కేన్సర్, దృష్టి దోషాలు, చర్మ వ్యాధులు, వంధ్యత్వం వంటి సమస్యలు కూడా తలెత్తుతున్నాయని. కావున భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే కేంద్రీయ సమగ్ర సస్య రక్షణా కేంద్రం వారు ఏర్పాటుచేసిన ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయిగాపడతాయని తెలిపారు. పురుగు మందులకు ప్రత్యామ్నాయాలైన వృక్ష సంబధిత కాషాయాలు, జీవ నియంత్రకాల వాడకం వంటి వాటిపై కూడా అవగాహన ఏర్పరుచుకోవాలని తెలిపారు.

శ్రీ.జెడ్.వెంకటేశ్వరావు, జిల్లా వ్యవసాయదికారి వారు మాట్లాడుతూ ఈ శిక్షణలో కేవలం సమగ్ర సస్యరక్షణ పైనే కాకుండా సమగ్ర పంటల యాజమాన్యంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మనోజ్ పురి గోస్వామి, డిప్యూటి డైరెక్టర్, కె.వీరయ్య చౌదరి, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, డా.టి.ప్రేమ రంజితం, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సురేష్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, శ్రీ.ఎ.ఉదయ్ శంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, డా. ఎం.వి.కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) వారు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఆరుగురుకి జరిమానా, ఏడుగురికి జైలు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 21:** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గత వారం రోజులుగా జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేట, కిర్లంపూడి మరియు గండేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుపడిన 13 మంది పై కేసులు నమోదు చేశారు. వారిని సోమవారం పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జి.కృష్ణ శేషచార్య ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 60 వేలు జరిమానా విధించారు. మరో ఏడుగురికి రెండు రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు జగ్గంపేట సీఐ శ్రీనివాస్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.

## జవ్వాది లక్ష్మయ్య నాయుడు( నానాజీ) నివాళులర్పించిన: ఎమ్మెల్యే పితాని



**పెనుమంట్ర, పెన్ పవర్, అక్టోబర్ 21:**మాజీ ఎమ్మెల్యే కూనప రెడ్డి రాఘవేంద్రరావు కుమారుడు పెనుగొండ సహకార బ్యాంక్ అధ్యక్షులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ జవాజి లక్ష్మయ్య నాయుడు( నానాజీ) భౌతిక గాయానికి మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోమవారం నివాళులర్పించారు. పెనుగొండ జమీందారు కుటుంబంలో పుట్టిన నానాజీ పెనుగొండ ఎస్ వి కె పి కళాశాల డైరెక్టర్ గా పని చేశారని కొనియాడారు. నానాజీ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. జవ్వాది లక్ష్మయ్య నాయుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందడంతో భౌతికకాయాన్ని పెనుగొండ తరలించారు. దీంతో పెనుగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి, జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసు, గుర్రాల సూరిబాబు, బొబ్బిలి శీను, శివరామకృష్ణ, మండ ప్రసాద్, బండారు నాయుడు, కాకి ప్రభాకర్ రావు, పులిగోరు రవి కుమార్, కానూరు అర్జున్, వెంద్ర రవి , కూటమి నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి - ఎస్సై. భూషణం






**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 21:**పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని గంగవరం ఎస్ఐ డి.భూషణం అన్నారు పోలీస్ అమరవీరుల సమస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం గంగవరం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమరవీరుల సంస్కరణ దినోత్సవ వేడుకలు లో అమరులైన పోలీసులకు ఘన నివాళి అర్పించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ,గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల ,బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల విద్యార్థులతో కలిసి గంగవరం పోలీసులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక వై జంక్షన్ లో మానవహారంగా ఏర్పడి అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగవరం ఎస్సై భూషణం మాట్లాడుతూ త్యాగానికి అర్థం పోలీస్ అని అన్నారు. నేటి సమాజంలో పోలీసు విధులు నిర్వహించడం ఎన్నో ఇబ్బందులను గురికావాల్సి వస్తుందన్నారు. పోలీసులకు ప్రజల రక్షణ పరమావధని, కనీసం పండగలు ,సెలవులు లేకుండా ప్రజారక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలోఏఎస్ఐ రజాక్, పోలీస్ సిబ్బంది, ఏ ఆర్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు,ఆటో యూనియన్ నాయకులుపాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరగాలి



- ఎంపీపీ కృష్ణారెడ్డి జెడ్పిటిసి బేబీ రత్నం

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 21:** పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలని మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం అన్నారు. సోమవారం మండలంలోని మోహనాపురం గిరిజన సంక్షేమ ఉన్నత ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి అవసరమైన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తగిన కృషి చేయాలన్నారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న వంటకాలను పరిశీలించారు. పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికై ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, సర్పంచ్ అక్కమ్మ, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపు ప్రారంభం



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 21:**మండలంలోని జొన్నాడ ఇసుక ర్యాంపును సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆజ్ఞల మేరకు మండల పరిధిలోని గ్రామాల్లో ఇల్లు నిర్మించుకునే వారు రవాణా ఖర్చులను భరిస్తూ ట్రాక్టర్లతో ఉచితంగా ఇసుకను తీసుకుని వెళ్ళవచ్చని తెలిపారు. గతంలో ఎద్దుల బండికి మాత్రమే ఉచిత ఇసుక రవాణా ఉండేదని, మా ప్రభుత్వంలో ట్రాక్టర్ కు కూడా అవకాశం ఇవ్వడం జరిగిందని వివరించారు. నేటి నుండి కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఉచిత ఇసుకను మండల ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం..





**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 21:** విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులను గుర్తు చేసుకుంటూ సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు.


ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, అడిషనల్ ఎస్పీ, డిఎస్పీలు, ఆర్టీవో, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్, వద్ద నిరసన, తెలిపిన, పాస్టర్, బాధిత మహిళలు.











**మా డబ్బులు, మాకు ఇప్పించండి.**

**కలెక్టర్, మరియు ఎస్పి, కి ఫిర్యాదు, చేసిన బాధితులు**

**అమలాపురం, పెన్ పవర్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కలెక్టరేట్ వద్దకు సుమారుగా 31 మంది మహిళల కుటుంబ సభ్యులు, మహిళలు, పురుషులు, భార్య భర్తలైన, ప్లాస్టర్ షాలోమ్ రాజు, బోణం జ్యోతి, మాయ మాటలు నమ్మి సుమారుగా కోటి 65 లక్షల రూపాయలు, పోగొట్టుకున్నామని మా డబ్బులు మాకు ఇప్పించండి మహాప్రభో అంటూ కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసి అనంతరం కలెక్టర్, ఆర్ మహేష్ కుమార్ కి మరియు జిల్లా ఎస్పీ కృష్ణారావు, కి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో, ఫిర్యాదు చేశారు.

వివరాల్లోకి వెళితే..

అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం పరిధిలోని కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన పాస్టర్ దంపతులు, భర్త షాలోమ్ రాజు, భార్య బోనం జ్యోతి మరొక పాస్టర్ బొల్లు చిరంజీవి (వరంగల్) చర్చికి వచ్చే మహిళలు ను ఇజ్రాయిల్ పంపిస్తామని నమ్మించి ఒక్కొక్కరి దగ్గర సుమారుగా ఐదు నుంచి ఆరు లక్షల రూపాయలు, 31 మంది మహిళలు, యువతుల, కుటుంబీకులు, మరియు తల్లిదండ్రులు ,దగ్గర నుంచి తీసుకుని రెండు సంవత్సరాలు అవుతున్న ఇజ్రాయిల్ పంపించలేదని. ఇచ్చిన డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయని అంతర్వేది గ్రామ నివాసులమైన మేము కూలీనాలి చేసుకొని బ్రతుకుతున్నామని అప్పుచేసి మీకు ఇచ్చామని మా పిల్లలను ఎప్పుడు పంపిస్తారని సాలోమ్ రాజును అడగగా మీ పిల్లలను తప్పకుండా పంపిస్తానని వారు ఇజ్రాయిల్ వెళ్తే నాలుగు నెలల్లో మీ అప్పులన్నీ తీరిపోతాయని మీ తలరాతలు మారిపోతాయని మమ్మల్ని అందరినీ నమ్మించి. భార్యాభర్తలు అయిన పాస్టర్స్ సాలోమ్ రాజ్ , జ్యోతి పరారీలో ఉన్నారని ఫోన్లు చేసిన మొబైల్స్ స్విచ్ఛాఫ్ వస్తున్నాయని మధ్యవర్తిగా ఉండి నేను పంపిస్తానని హామీ ఇచ్చిన వరంగల్ కి చెందిన బొల్లు చిరంజీవి మీరు సాలెం రాజుని అడగండి నాకు సంబంధం లేదంటూ సమాధానం చెబుతున్నారని షాలోమ్ రాజు కుటుంబ సభ్యులను వివరాలు అడిగిన చంపుతామని బెదిరిస్తున్నారని దిక్కుతోచని స్థితిలో సోమవారం కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకి వచ్చామని మా సమస్యను అర్జీ రూపంలో కలెక్టర్ , ఎస్పీ ఇరువురు అధికారులకు విన్నవించి మాకు న్యాయం చేయమని పరారీలో ఉన్న భార్యాభర్తలను పట్టుకుని మా డబ్బులు మాకు ఇప్పించమని గోడు వెల్లపుచ్చుకున్నామని అలాగే మీడియా ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు మీడియా ముందు కన్నీటి పర్యంతం అవుతూ మా డబ్బులు మాకు ఇప్పించండి అంటూ ప్రాధేయపడ్డారు. మేము మోసపోయినట్లు మరొకరు మోసపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని పత్రికా పాత్రికేయులను కోరారు.

## 500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం.. 20 లీటర్ల సారా స్వాధీనం

**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, అక్టోబర్ 21:** కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో ఏలేరు కాలవ గట్టును ఆనుకుని రహస్యంగా సారాబట్టి నిర్వహిస్తున్నట్లు కిర్లంపూడి ఎస్సై సతీష్ కుమార్ కు వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట సిఐ వైఆర్ కే శ్రీనివాస్ ఆదేశాలతో ఎస్సై సోమవారం తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న గెద్దనాపల్లి గ్రామానికి చెందిన వి.శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 276 అర్జీలు స్వీకరించిన కలెక్టర్





**అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు పరిష్కరించాలి.**

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 21:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యా దుల పరిష్కారవేదిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, డీఆర్వో ఎం వెంకటేశ్వర్లు సీపీవో , సర్వ శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మధుసూదన రావు, ఐసిపిఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కార మార్గాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, కల్పన,టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివ రాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం ధ్రువ పత్రాలు మంజూరు వంటి అంశాల కు చెందిన 276 అర్జీలు అందాయి. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వ హిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి గడువు లోపు పరిష్కరిం చాలన్నారు. పరిష్కరిం చిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించా రు. గడువు దాటిన అర్జీ లు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమ త్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అర్జీలు ఒకే అంశంపై పదేపదే పునరా వృతం కాకుండా కూడా జాగ్రత్తలు పాటించాలన్నా రు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మంలో దివ్యాంగుల ఇబ్బందులను గుర్తించి వారి వద్దకే వెళ్లి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి వారి సమస్య లను స్వయంగా అడుగు తెలుసుకొని అధికారుల ద్వారా పరిష్కార మార్గా లు చూపారు ఈ కార్యక్రమంలో శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు


# జేఎన్టీయూకే లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు






**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 21 :** జేఎన్టీయూకే స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఫుడ్ సైంటిస్ట్, టెక్నాలజిస్ట్ ఇండియా కాకినాడ చాప్టర్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ విసి కె వి ఎస్ జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా విశాఖపట్నంలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ ఎమిరిటస్ సైంటిస్ట్ డాక్టర్ ఎం ముక్తేశ్వర్ ప్రసాద్ గౌరవ అతిథులుగా రెక్టార్ కె.వి రమణ ఇన్చార్జి రిజిస్టర్ వి రవీంద్రనాథ్ వేదికను అలంకరించారు జేఎన్టీయూకే స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం రమేష్ అధ్యక్షత వహించి స్వాగతం పలకగా జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ విసి మురళీకృష్ణ మాట్లాడుతూ మానవ జీవితంలో ఆహారం అనేది అత్యంత అవసరం అని ఆహారంతోనే జీవన మనుగడ సాగుతుందని అన్నారు. ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆహార పదార్థాల ఉత్పత్తుల కొరకు నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. మొక్కల ద్వారా మరిన్ని ఆహార పదార్థాలు ఉత్పత్తి చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. సిఐఎఫ్టీ ఎమిరిటస్ సైంటిస్ట్ డాక్టర్ ముక్తేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవిత కాలంలో 35 టన్నుల ఆహార పదార్థాలను తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలో ప్రతి ఏటా ఆహారాన్ని అత్యధికంగా వృధా చేస్తున్నారని అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా జీవించవచ్చని అన్నారు. ప్రజలు ఆకలితో అలమటించకుండా చూడాల్సిన బాధ్యత ఫుడ్ ఇంజనీరింగ్ విద్యార్థులపై ఉందని అన్నారు. రెక్టార్ కెవి రమణ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే విద్యార్థి దశ నుండి జంక్ ఫుడ్ లను తీసుకోవడం నివారించాలని అన్నారు ఇంచార్జ్ రిజిస్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుండి మరణించే వరకు ప్రతిరోజూ ఆహారం కావాలని అన్నారు. అనంతరం స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఏ ఎఫ్ ఎస్ టి ఐ కాకినాడ చాప్టర్ సెక్రెటరీ ఎం చంద్రిక వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే ఐక్యూఏసి డైరెక్టర్ ఎంహెచ్ఎం క్రిష్ణ ప్రసాద్ ,అధ్యాపకులు, జేఎన్టీయూకే, అనుబంధ కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలు రాజామహేంద్రవరంలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ హెచ్చరికలు పాటిస్తూ రైతులను అప్రమత్తం చేయాలి: కలెక్టర్ నాగరాణి



**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -21:** తుఫాను హెచ్చరికలు పాటిస్తూ రైతులను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ నాగరాణి అధికారులకు ఆదేశించారు.తుఫాన్ ప్రభావంతో అక్టోబర్ 24, 25 తేదీల్లో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, వీటిని ఎదుర్కొనేందుకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ధాన్యం తడవకుండా భద్రపరుచుకునేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలను రైతులకు వ్యవసాయ అధికారులు తెలియజెప్పాలన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకూడదని స్పష్టం చేశారు. ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో మండల అధికారులంతా ఒక బృందంగా ఏర్పడి పరస్పరం సమన్వయంతో, సహకారంతో పనిచేసి తుఫాను సమర్థవంతంగా ఎదుర్కోవాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి, అవసరమైతే ప్రజలను తరలించాలన్నారు. అన్ని వసతులతో పునరావాస శిబిరాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహార పదార్థాలను, మందులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వంతెనలు, కాజ్‌వేల వద్ద కాపలా ఉంచాలని చెప్పారు. ఆర్డిఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించడంతోపాటు, ఎప్పటికప్పుడు పరిస్థితిని జిల్లా కేంద్రానికి తెలియజేయాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలన్నారు. చెరువుగట్లును బలోపేతం చేయాలని సూచించారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 21:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో శ్రీ వేద పాఠశాల వద్ద సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను వివరించారు. గ్రామంలో అమరవీరులకు జోహార్లు పలుకుతూ ర్యాలీ చేపట్టారు. అనంతరం అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కోసం శ్రీ వేద పాఠశాల విద్యార్థులు 11వేల రూపాయలు సిఐకు అందజేశారు. సీఐను ఘనంగా సత్కరించారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన కలెక్టర్ , ఎస్పీ

**అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు**



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 21 :** దేశ రక్షణ, సమాజ భద్రత కోసం సాయుధ దళాలు, పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు.సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ పాత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం, జగ్గంపేట శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, అడిషనల్ ఎస్పీ ఎంజేవీ.భాస్కర రావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాస రావు, తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 1959, అక్టోబరు 21న ఇండో-టిబెటన్ సరిహద్దులో దేశ రక్షణ విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిని వీరోచితంగా ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన సీఆర్పీఎఫ్ పోలీస్ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంలో ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నిత్యం మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో అమరులైన వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, ప్రతి పౌరుడు దేశం కోసం తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ అమరులైన ఎంతోమంది త్యాగధనుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ రేయింబవళ్లు చేస్తున్న ఈ కృషికి ప్రజలందరూ తప్పని సరిగా సహకారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పట్టుదల, ఓర్పు, సహనం, సాహసం, త్యాగాలకు మారుపేరుగా పోలీస్ దళాలు నిలుస్తున్నాయన్నారు.అసాంఘిక శక్తులను అరికట్టేందుకు పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారన్నారు. 2023, సెప్టెంబర్ 1 నుంచి 2024, ఆగస్టు 31 వరకు దేశంలో 216 మంది, రాష్ట్రంలో ఇద్దరు విధి నిర్వహణలో అశువులు బాసారని..వారి త్యాగాలు మరువలేనివని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు రఘువీర్ విష్ణు, కె.శ్రీహరిరాజు ఇతర పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గండేపల్లి ఘోర రోడ్డు ప్రమాదంపై తొమ్మిది సంవత్సరాలకు తుది తీర్పు

**డ్రైవర్, క్లీనర్ కు జైలు శిక్ష, జరిమానా విధింపు**

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, అక్టోబరు 21:** 2015 సెప్టెంబరు 13 రాత్రి సిమెంట్ యాష్ లారీపై విజయవాడలో 34 మందిని ఎక్కించుకుని విశాఖపట్నం వైపు వెళ్తుండగా గండేపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు లారీ తిరగబడగా సిమెంట్ యాష్ లో కూరుకుపోయి 16మంది మృతిచెందగా 10మంది గాయపడ్డారు. దీనిపై అప్పటి ఎస్ఐ బివి రమణ కేసు నమోదు చేయగా పెద్దాపురం డీఎస్పీ ఎస్.రాజశేఖరరావు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ దీపదైవకృప 76 మంది సాక్షులను విచారించి సోమవారం తుది తీర్పు ఇచ్చారు. పీపీ రాగం కామేశ్వరరావు ప్రాసిక్యూషన్ తరుపున బలమైన వాదనలు వినిపించారు. సాక్షుల విచారణ, వాద ప్రతివాదనలు విన్న అనంతరం ఈకేసులో ముద్దాయి డ్రైవర్ జోగా శ్రీను(41)కు పది సంవత్సరాల జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా, లారీ క్లీనర్ బొట్టా లోవరాజుకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు. దీంతో ఘోర ప్రమాదం జరిగిన తొమ్మిది సంవత్సరాలకు తుది తీర్పు వచ్చినట్లయింది. ఈ కేసు దర్యాప్తు చేసిన అప్పటి పెద్దాపురం డీఎస్పీ ఎస్.రాజశేఖర్రావు, ప్రస్తుత డీఎస్పీ డి.శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు, పీపీ రాగం కామేశ్వరరావు, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు బివి నారాయణ, జేఎఫ్సీఎం కోర్టు కానిస్టేబుల్ టి.నాగార్జున ను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# మర్డర్ కేసు ముద్దాయిలను రిమాండ్ కు తరలింపు

**జీ మాడుగుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ సిహెచ్ వెంకటరావు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల జర్జుల పంచాయతీ, సంత వీధి గ్రామమునందు ఈనెల 17వ తేదీన పాత గొడవలు వల్ల వంతినిభ బాబురావు(49) మర్డర్ కేసుకు సంబంధించి ముద్దాయిలను కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించమని జి మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటరావు తెలిపారు. సోమవారం పాత్రికేయులకు తెలిపిన ప్రకటనలో.. సంతవీధి గ్రామానికి చెందిన వ్యక్తులు కిల్లో నరేంద్ర, కిల్లో నరసింహమూర్తి, కిల్లో సొన్ను, కిల్లో బుద్దు, కిల్లో నారాయణమూర్తి లు పాత గొడవల కారణంగా వంతినిభ బాబురావు పై దాడి చెయ్యడంతో గాయాలపాలైన బాబురావు ను కుటుంబ సభ్యులు ముంచంగిపుట్టు ఆసుపత్రిలో తీసుకువెళ్ళగా వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించరని, ఆయన అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 19 తేదీ శనివారం మరణించినట్లు సీఐ పేర్కొన్నారు. దీనికి సంబంధించి మృతుడు బాబురావు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంచంగిపుట్టు పోలీసు వారు కేసు నమోదు చేశారని, దర్యాప్తు అనంతరం ముద్దాయిలను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించమని సీఐ వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కే రవీంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.